ప్రజాశక్తి
బుధవారం 18 డిసెంబర్ 2024
8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

రికార్డులను ప్రక్షాళన చేస్తాం

◆ రెవెన్యూ సమస్యలకు చెక్ పెడతాం

◆ ఉత్తరాంధ్ర జిల్లాల రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో మంత్రి అనగాని సత్యప్రసాద్



మాట్లాడుతున్న రెవెన్యూ శాఖ మంత్రి సత్య ప్రసాద్, చిత్రంలో హోం మంత్రి అనిత

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో, విశాఖ కలెక్టరేట్

ప్రజలకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలూ లేకుండా అన్ని రకాల చిక్కుముళ్లను విప్పుతూ రెవెన్యూ రికార్డులను ప్రక్షాళన చేస్తామని, రెవెన్యూ సమస్యల పరిష్కారానికి పటిష్ట చర్యలు చేపడతామని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. సులభతర రీతిలో భూముల రిజిస్ట్రేషన్ల ప్రక్రియ జరిగేలా చర్యలు చేపడతామని చెప్పారు. ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతామని, ఆరోగ్యకర వాతావరణంలో ప్రజలకు సేవలు అందిస్తామని అన్నారు. విశాఖలోని కలెక్టరేట్ మీటింగు హాలులో మంగళవారం జరిగిన ఉత్తరాంధ్ర జిల్లాల ప్రాంతీయ రెవెన్యూ కాన్ఫరెన్స్‌లో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. 22ఎ, ఫ్రీ హోల్డ్, ప్రభుత్వ భూముల పరిరక్షణ, రెవెన్యూ సదస్సులు, గ్రామ సభలు, పిజిఆర్ఎస్ తదితర అంశాలపై రోజంతా సుదీర్ఘంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ముందుకు సాగనుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. దీనిలో భాగంగా 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రయత్నిస్తోందని గుర్తు చేశారు. గతంలో 6688 గ్రామాల్లో రీ సర్వే జరిగిందని, అక్కడ కొన్ని తప్పులు దొర్లాయని వాటిని సరి చేసేందుకు వీలుగా రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రజల ఆమోదంతో, సంక్లిష్టమైన ప్రక్రియలను సరళతరం చేస్తూ మరళా రీ సర్వేను కొనసాగిస్తామని మంత్రి స్పష్టం చేశారు. తాజాగా మరొక తొమ్మిది వేల గ్రామాల్లో రీ సర్వే చేసేందుకు ప్రణాళికలు తయారు చేశామన్నారు. ప్రస్తుతం నిర్వహిస్తోన్న రెవెన్యూ సదస్సుల్లో సుమారు 2.80 లక్షల వినతులు వచ్చాయన్నారు. వీటిలో అధిక శాతం రిజిస్ట్రేషన్, రెవెన్యూ మిగతా 2లో..



నక్కపల్లిలో వరి కుప్పలు వేస్తున్న రైతులు

అన్నదాత ఉరుకులు.. పరుగులు

అల్పపీడనంతో రైతుల గుండెల్లో అలజడి

ప్రజాశక్తి - నక్కపల్లి, బుచ్చయ్యపేట

తుపాను హెచ్చరికల నేపథ్యంలో వరి పంటను కాపాడుకునేందుకు అనకాపల్లి జిల్లాలో అన్నదాత ఉరుకులు పరుగులు పెడుతున్నాడు. అల్పపీడన ప్రభావంతో వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రైతన్న గుండెల్లో అలజడి నెలకొంది. అన్నదాతకు చినుకు భయం పట్టుకుంది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికందే సమయంలో వచ్చిన తుపాను హెచ్చరిక కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. నక్కపల్లి మండలంలో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి మునుపెన్నడూ లేని విధంగా 4400 ఎకరాల్లో రైతులు వరి సాగు చేశారు. ఈ ఏడాది పంట ఆశాజనకంగా ఉంది. ప్రస్తుతం కోతలు ఊపందుకున్నాయి. అయితే రైతులందరూ మిగతా 2లో..



విశాఖలో వర్షం

విశాఖ నగరంలో మంగళవారం సాయంత్రం నుంచి వర్షం పడుతోంది. చల్లని గాలులు వీస్తున్నాయి. వర్షంలోనే జనం రాకపోకలు కొనసాగాయి.

నేడు ఎస్‌సి వర్గీకరణ కమిషన్ జిల్లాకు రాక

▶ వార్త 2లో..

విద్యుత్ భారాలపై సిపిఎం నిరసన

▶ వార్త 4లో..

కొనసాగుతున్న ఎన్ఎడి కార్మికుల ఆందోళన

▶ వార్త 4లో..

ఏకపక్షమే..!

మూడు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు టిడిపి మద్దతుదారుల పరం

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలోని మూడు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు ఏకపక్షమయ్యాయి. మంగళవారం జరిగిన భారీ నీటి పారుదల ప్రాజెక్టు తాండవ పరిధిలోని మూడు డిస్ట్రిబ్యూటరీ కమిటీలకు జరిగిన ఎన్నికల్లో టిడిపి మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 14న జరిగిన నీటి వినియోగదారుల సంఘాలు, ప్రాదేశిక నియోజకవర్గ సభ్యుల ఎన్నికల్లోనూ టిడిపి మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. తాజాగా తాండవ పరిధిలోని నాతవరం-1, నాతవరం-2, కోటవురట్ల-3 డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఎన్నికల్లో నాతవరం -1 కమిటీకి అధ్యక్షులుగా పారుపల్లి వరహాలుబాబు, ఉపాధ్యక్షులుగా కె.అప్పన్న, నాతవరం-2 కమిటీ అధ్యక్షులుగా మాదపురెడ్డి జోగిబాబు, ఉపాధ్యక్షులుగా లాలం గోవింద్, కోటవురట్ల-3 కమిటీ అధ్యక్షులుగా లోకవరపు కుల్లయ్యనాయుడు, ఉపాధ్యక్షులుగా పల్లెల దేవి ఏకగ్రీవమయ్యారు. ఇప్పటి వరకూ నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికల్లో రెండు దశలు ముగిశాయి. ఇంకా ప్రాజెక్టు కమిటీ ఎన్నికలున్నాయి. వీటిని కూడా టిడిపి తమ సొంతం చేసుకొనే ప్రయత్నాలు చేస్తోంది. భారీ నీటిపారుదల ప్రాజెక్టు తాండవ, మధ్య తరహా నీటిపారుదల ప్రాజెక్టులు రైవాడ, కోనాం, పెద్దేరుకు ఒక్కొక్కటి చొప్పున ఈ నెల 21న ప్రాజెక్టు కమిటీ ఎన్నిక జరగనుంది.

ఈ ఎన్నికలకు సంబంధించిన గజిట్‌ను బుధవారం విడుదల చేయనున్నారు. రెండు దశల నీటి సంఘాల ఎన్నికల్లోనూ వైసిపి డీలా పడింది. మెజార్టీ పంచాయతీలు, ఎంపిటిసి స్థానాలు వైసిపి చేతిలో వున్నప్పటికీ, నీటి సంఘాల ఎన్నికల్లో ఆయకట్టుదారులను పోటీలో పెట్టడానికి ఆసక్తి చూపలేదు. పోటీచేసిన కొన్ని చోట్ల స్వల్ప ఘర్షణలు చోటుచేసుకున్నాయి. చివరకు ఆయకట్టు దారులను రంగంలోకి దించకపోవడంతో అధిక సంఘాలు టిడిపి మద్దతుదారుల పరమయ్యాయి.

స్ఫూర్తినింపిన జర్నలిస్టు కుటుంబం

◆ బ్రెయిన్ డెడ్ అయిన విలేకరి అవయవాలు దానం ◆ మరో నలుగురికి కొత్త జీవితం ప్రసాదించిన వైనం

ప్రజాశక్తి - ఆరిలోవ : నగరానికి చెందిన ఓ జర్నలిస్టు తాను మరణిస్తూ మరికొందరికి కొత్త జీవితాలను ప్రసాదించాడు. అవయవ దానం చేసి నలుగురి జీవితాల్లో వెలుగులు నింపాడు. తన మరణంతో అవయవాలను దానం చేసి ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించేందుకు ప్రయత్నించాడు. ఇంటి పెద్దను కోల్పోయిన ఆ జర్నలిస్టు కుటుంబం.. మరో నాలుగు కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ముందుకు వచ్చి సమాజంలో అందరికీ స్ఫూర్తిదాయకమైంది. వివరాల్లోకి వెళితే.. సింహాచలం విలేకరిగా పలు పత్రికల్లో జర్నలిస్టుగా పనిచేసిన మురళీకృష్ణ (52) ఈ నెల 14వ తేదీన ద్విచక్ర వాహనంపై బంధువుల ఇంట్లో ఒక కార్యక్రమానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో స్టీల్‌ప్లాంట్ ఆర్చి సమీపంలో స్పీడ్ బ్రేకర్ వద్ద జారి పడి స్పృహ కోల్పోయాడు. బ్రెయిన్‌లో తీవ్రంగా రక్తపోయి పరిస్థితి విషమించిన ఆయన్ని నగరంలోని కిమ్స్ ఐకాన్ హాస్పిటల్‌కి తరలించారు. అతన్ని రక్షించడానికి రెండు రోజుల పాటు వైద్యులు ఎంతో శ్రమించారు. అయినప్పటికీ మిగతా 2లో..



మురళీ కృష్ణ (ఫైల్‌ఫొటో)



మురళీకృష్ణ కుటుంబీకులకు ప్రశంసాపత్రం అందజేస్తున్న డాక్టర్ రాంబాబు

మొదటి పేజీ తరువాయి..

అన్నదాత ఉరుకులు.. పరుగులు

ఒకేసారి కోతలు ప్రారంభించడంతో కూలీల కొరత ఏర్పడింది. ఒకపక్క తుపాను హెచ్చరిక, మరోపక్క కూలీల కొరత ఏర్పడడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఉపమాక, జానకయ్యపేట, నక్కపల్లి, చినదొడ్డిగల్లు, కాగిత, ఉద్దండపురం, గొడిచెర్ల, ఒడ్డిమెట్ట, డొంకాడ, జి.జగన్నాథపురం, ముకుంద రాజుపేట తదితర గ్రామాల్లో వరి కోతలు సాగుతున్నాయి. అయితే కూలీలు కొరత ఏర్పడడం కారణంగా కోతలు మందకొడిగా సాగుతున్నాయి. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో వాతావరణంలో మార్పు చోటు చేసుకోవడంతో అన్నదాతలు ఆందోళనతో కొట్టుమిట్టాడుతున్నారు. పలుచోట్ల కోతలు కోసిన వరి పనలు వరి పొలాల్లోనే ఉన్నాయి. కొంతమంది రైతులు పరుగులు పెడుతూ మంగళవారం వరి కుప్పలు వేయడం కనిపించింది.

బుచ్చయ్యపేట మండలంలో మంగళవారం తెల్లవారు నుంచే రైతులు పొలాల్లో పరుగులు తీయడం కనిపించింది. వాతావరణ మార్పులు వారిని కలవరపెడుతున్నాయి. ఇదిలా ఉండగా జిల్లాలో పలుచోట్ల చిరుజల్లులు కురిశాయి.

స్ఫూర్తినింపిన జర్నలిస్టు కుటుంబం

ఆయన ఆరోగ్య పరిస్థితి పూర్తిగా క్షీణించటంతో మంగళవారం బ్రెయిన్‌డెడ్ అయినట్లుగా వైద్యులు ప్రకటించారు. ఆ తర్వాత అవయవదానంపై వైద్య బృందం వారి కుటుంబ సభ్యులైన భార్య, కుమార్తె, కుమారుడు, బంధువులకు అవగాహన కల్పించారు. దీంతో వారు అంగీకారం తెలిపారు. ఈ విషయమై రాష్ట్ర జీవన్ దాన్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రాంబాబుకు సమాచారం ఇవ్వగా ఆయన అవయవాలు సేకరించేందుకు అనుమతులను జారీ చేశారు. మురళి నుంచి రెండు కిడ్నీలు, కాలేయం, గుండెను వైద్య బృందం సేకరించింది. ఆ అవయవాలను జీవన్ దాన్ ప్రోటోకాల్ ప్రకారం సీనియార్టీ జాబితాను అనుసరించి ఇతరులకు కేటాయించారు. గ్రీన్ ఛానల్ ఏర్పాటు చేసి నగర పోలీస్ శాఖ సహకారంతో అవయవాలను ఇతర ఆసుపత్రులకు తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర జీవన్ దాన్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె.రాంబాబు ఆస్పత్రికి చేరుకొని మురళీకృష్ణ పార్థివదేహానికి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మురళీకృష్ణ అంత్యక్రియల నిమిత్తం రూ.10 వేలును అందజేశారు. ప్రశంసా పత్రాన్ని ఇచ్చారు. చనిపోతూ మరో నలుగురి జీవితాల్లో వెలుగులు నింపినందుకు గర్వంగా ఉందని మృతుని కుటుంబ సభ్యులు తెలిపారు. స్థానిక ప్రజలు వారి కుటుంబ సభ్యులను అభినందించారు. మురళీకృష్ణ ప్రజాశక్తిలో 10 ఏళ్ల సేవలందించారు.

నేడు ఎస్‌సి వర్గీకరణ కమిషన్ జిల్లాకు రాక

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు షెడ్యూల్ ఉపకులాల వర్గీకరణపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ బుధవారం జిల్లాలో పర్యటించనుంది. ఈ ఏకసభ్య కమిషన్ సభ్యులు ఉదయం 11 గంటలకు జిల్లాకు చేరుకుంటారు. అప్పటి నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులతో కలెక్టరేట్‌లో సమావేశమవుతారు. అనంతరం ప్రజలు, కుల సంఘాల ప్రతినిధుల నుంచి వినతులు, విజ్ఞప్తులు స్వీకరిస్తారని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

రికార్డులను ప్రక్షాళన చేస్తాం

(మొదటి పేజీ తరువాయి..)
అంశాలకు సంబంధించే ఉన్నాయని తెలిపారు. గతంలో చేసిన రీ సర్వే ప్రక్రియలో తప్పిదాలు జరిగాయని, ఈసారి అలాంటి తప్పులు దొర్లకుండా జాగ్రత్త వహిస్తామని పేర్కొన్నారు.

విశాఖలో సమస్యలు రాకుండా చూడాలి

విశాఖ నగరం మంచి ఐటి హబ్ అని, ఇక్కడ రెవెన్యూ పరమైన సమస్యలు రాకుండా జాగ్రత్త వహించాలని మంత్రి సూచించారు. ఫ్రీ హోల్డ్ విషయంలో జాగ్రత్త వహించాలని, రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సులభతరంగా జరిగేలా చర్యలు చేపట్టాలని చెప్పారు.

కోర్టు కేసుల విషయంలో త్వరితగతిన స్పందించాలి : సిసోడియా

రెవెన్యూ పరమైన అంశాలు, భూముల వివాదాలకు సంబంధించి ఉన్న కోర్టు కేసుల్లో అధికారులు త్వరితగతిన స్పందించాలని, సంబంధిత చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (రెవెన్యూ) ఆర్‌పి.సిసోడియా సూచించారు. ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ప్రస్తావించిన అంశాలపై ఆయా జిల్లాల కలెక్టర్లు త్వరితగతిన చర్యలు చేపట్టి నివేదించాలని ఆదేశించారు. పిజిఆర్ఎస్‌లో వచ్చే వినతులకు నాణ్యమైన పరిష్కారం చూపాలని సూచించారు.

ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలి : ప్రజా ప్రతినిధులు

రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ఆధ్వర్యంలో జరిగిన కాన్ఫరెన్స్‌లో ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పలు అంశాలపై మాట్లాడారు. ఆయా జిల్లాల పరిధిలో ఉన్న రెవెన్యూ సమస్యలను ప్రస్తావించారు. 22ఎ జాబితా విషయంలో సడలింపులు తీసుకురావాలని, దేవాదాయ, ప్రభుత్వ భూముల పరిరక్షణకు పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో హోం మంత్రి వంగలపూడి అనిత, ప్రభుత్వ విప్‌లు పి.గణబాబు, వేపాడ చిరంజీవిరావు, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, సురేష్ బాబు, రఘురాజు, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణ బాబు, సుందరపు విజయ్ కుమార్, బండారు సత్యనారాయణ మూర్తి, పంచకర్ల రమేష్ బాబు, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, పార్వతీపురం ఎమ్మెల్యే విజయ చంద్ర, శ్రీకాకుళం జిల్లా ఎమ్మెల్యేలు కూన రవికుమార్, గోండు శంకరరావు, నడుకూటి ఈశ్వరరావు, మామిడి గోవిందరావు, గౌతు శిరీష, విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవి భాగస్వామ్యమయ్యారు.

విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, అనకాపల్లి కలెక్టర్ విజయ్‌కృష్ణన్, పార్వతీపురం, శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు, విజయనగరం జిల్లాల కలెక్టర్లు శ్యామ్ ప్రసాద్, స్వప్నిల్ దినకర్ పుండర్కర్, దినేశ్ కుమార్, బిఆర్.అంబేద్కర్, విశాఖ జెసి మయూర్ అశోక్, అనకాపల్లి జెసి జాహ్నవి, విశాఖపట్నం జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్.భవానీ శంకర్, పలువురు ఆర్‌డిఒలు పాల్గొన్నారు.

PUBLICATION
IN THE HONOURABLE COURT OF IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S. No.1488/2023

Between
Sri Palapala Raghu ...Plaintiff
And
1. Smt. Kadiyala Mangaveni and another ...Defendants

NOTICE BY WAY OF PUBLICATION

To
Defendant No.1:
Smt. Kadiyala Mangaveni, W/o. Krishna, Hindu, aged about 48years, R/o. Door No.64-22-18/1, Kunchamma Colony, Sriharipuram, Malkapuram (post), Visakhapatnam-530011.
Defendant No.2:
Sri Kadiyala Krishna, S/o. Late Kunchayya, aged about 52 years, R/o. Door No.64-22-18/1, Kunchamma Colony, Sriharipuram, Malkapuram (post), Visakhapatnam-530011.

Please take notice that the above suit filed by the plaintiff and the same stands posted to **02-01-2025** for your appearance, and you should attend before the Honourable Court either personally or through an advocate on the above mentioned date at **10.30 A.M.** failing which the matter will be decided in your absence.

(By Order of the Court)
PEDDINI BABU RAO
ADVOCATE
VISAKHAPATNAM
Visakhapatnam
18-12-2024

IN THE HON'BLE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE cum(S.C & S.T) & M.A.C.T. AT : VISAKHAPATNAM
M.V.O.P. 270/2024

Between:
Sri Vajrapu Rama Krishna Rao & others ...Petitioners
And
Sri Shaik Hussain & 2 others ...Respondents

NOTICE

To,
R-2: Sri BADE RAJU,
S/o. B. Danayya, Hindu, age not known to the petitioners, R/at D.No.16-1-11, Bhavana Enclave, Maharanipeta, Collector Office, Visakhapatnam-02, (Owner of the Vehicle Ashok Leyland closed Container Lorry bearing Reg. No. AP 26 TF 5931)

Please take notice that the above-named petitioners here in has filed the above M.V.O.P. against you and other respondents claiming compensation and the matter stands posted to **27-12-2024** for your appearance on that day at **10:30 A.M.,** you should appear before the a foresaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.

(By Order of the Hon'ble Court)
P.S.N. RAJU &
ARVIND DESHMUKH
Advocates,
Visakhapatnam.

PUBLICATION
IN THE HONOURABLE COURT OF IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A. 787/2023 in O.S. No.1487/2023

Between
Sri Anga Ranjith Kumar ... Petitioner/Plaintiff
And
Smt. Kadiyala Mangaveni and another ...Respondents/Defendants

NOTICE BY WAY OF PUBLICATION

To
Respondent No.2:
Sri Kadiyala Krishna, S/o. Late Kunchayya, aged about 52 years, R/o. Door No.64-22-18/1, Kunchamma Colony, Sriharipuram, Malkapuram (post), Visakhapatnam-530011.

Please take notice that the above I.A. 787/2023 in the above suit filed by the plaintiff and the same stands posted to **02-01-2025** for your appearance, and you should attend before the Honourable Court either personally or through an advocate on the above mentioned date at **10.30 A.M.** failing which the matter will be decided in your absence.

(By Order of the Court)
PEDDINI BABU RAO
ADVOCATE
VISAKHAPATNAM
Visakhapatnam
18-12-2024

PUBLICATION
IN THE HONOURABLE COURT OF IV ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S. No.1487/2023

Between :
Sri Anga Ranjith Kumar ...Plaintiff
And
Smt. Kadiyala Mangaveni and another ...Defendants

NOTICE BY WAY OF PUBLICATION

To
Defendant No.2:
Sri Kadiyala Krishna, S/o. Late Kunchayya, aged about 52 years, R/o. Door No.64-22-18/1, Kunchamma Colony, Sriharipuram, Malkapuram (post), Visakhapatnam-530011.

Please take notice that the above suit filed by the plaintiff and the same stands posted to **02-01-2025** for your appearance, and you should attend before the Honourable Court either personally or through an advocate on the above mentioned date at **10.30 A.M.** failing which the matter will be decided in your absence.

(By Order of the Court)
PEDDINI BABU RAO
ADVOCATE
VISAKHAPATNAM
Visakhapatnam
18-12-2024

మహారాజశ్రీ చోడవరం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
H.M.O.P 23/2024

Between :
తోట లోవకుమార్ ... పిటిషనరు
And
1. తోట దేవి
2. మట్టా భాస్కరరావు ...రెస్పాండెంట్లు

నోటీసు

టు
2వ రెస్పాండెంటు :
మట్టా భాస్కరరావు తండ్రి (లేటు) కోటేశ్వరరావు, గోవాడ గ్రామం, చోడవరం మండలం, అనకాపల్లి జిల్లా.

పై నెంబరు పిటిషనులో శ్రీకోర్టువారు నీకు పలుమార్లు నోటీసులు పంపినన్నూ నీవు బుద్ధి పూర్వకంగా నోటీసు అందుకొనక తప్పించుకు తిరుగుచున్న కారణంగా యీ ప్రకటన మూలంగా తెలియజేయునది ఏమనగా పై నెంబరు పిటిషను **తే.02-01-2025**దికి వాయిదా అయ్యి వున్నది. వాయిదా రోజున ఉదయం **10.30ని॥లకు** పై కోర్టులో స్వయంగా గాని లాయరు గారి ద్వారా గాని హాజరు అయ్యి ఏమైనా అభ్యంతరం ఉంటే తెలియపర్చుకోవలసిందిగా తెలియజేయ డమైనది. అలా కాని ఎడల పై నెంబరు పిటిషను నీ పరీక్ష మందు తీర్మాణించడమగునని తెలియజేయడమైనది.

ఇట్లు
పిటిషనరు తరపు
ఎం. ఈశ్వరరావు
అడ్వకేట్ **A.G.P,** చోడవరం, అనకాపల్లి జిల్లా
సెల్ : 8897851149

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
E.P. 81/2024 in O.S.911/2018

Between:
Sri Kancherla Srinivasa Rao ...D.Hr/Plaintiff
And
Pydi Sunanda & another ...J.Drs/Defendants

NOTICE

To,
J.Dr No.1: Pydi Sunanda,
D/o. Pydi Janardhana Rao, Hindu, Aged about 28 years, R/at Flat No.302, D.No.38-20-30/1, Sri Venkateswara Residency, Marripalem, 104 Area, Visakhapatnam.

Take notice that the above numbered E.P. 81/2024 in O.S.911/2018, which was filed by D.Hr against to J.Drs/Defendants and the same is stands posted to **30-12-2024.** That, you are therefore, required to appear eitherin person or through a properly instructed Advocate at **10:30 A.M** on **30-12-2024** in the above captioned Court failing which you will be set ex-parte and the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
SANAPATI ESWARA RAO
Advocate,
ITI Jn, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE XI ADDL. DISTRICT JUDGE cum(S.C & S.T) & M.A.C.T. AT : VISAKHAPATNAM
M.V.O.P. 270/2024

Between:
Sri Vajrapu Rama Krishna Rao & others ...Petitioners
And
Sri Shaik Hussain & 2 others ...Respondents

NOTICE

To,
R-2: Sri BADE RAJU,
S/o. B. Danayya, Hindu, age not known to the petitioners, R/at D.No.16-1-11, Bhavana Enclave, Maharanipeta, Collector Office, Visakhapatnam-02, (Owner of the Vehicle Ashok Leyland closed Container Lorry bearing Reg. No. AP 26 TF 5931)

Please take notice that the above-named petitioners here in has filed the above M.V.O.P. against you and other respondents claiming compensation and the matter stands posted to **27-12-2024** for your appearance on that day at **10:30 A.M.,** you should appear before the a foresaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.

(By Order of the Hon'ble Court)
P.S.N. RAJU &
ARVIND DESHMUKH
Advocates,
Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM
I.A. 14/2024 in O.S. 1942/2012

Between:
Bondada Krishnaveni ...Petitioner/Plaintiff
And
Pabbisetty Bhagyalakshmi & others ...Respondents/Defendants

NOTICE

To,
R-2: Dasari Nagesh, S/o.Venkata Rao, Hindu, aged 37 years, R/at Kotha Talarivanipalem, Batlapudi Post, Anakapalli Mandal, Visakhapatnam District.

Please take notice that the above named petitioner/plaintiff has instituted the above I.A.14/2024 against you and other respondents for a final decree in terms of the preliminary decree to appoint an Advocate - Commissioner to effect partition of the plaint schedule properties into three equal shares and allot one such share to her in terms of the preliminary decree dated 27-11-2017. The said I.A. stands posted to **03-01-2025** for your appearance. You are hereby required to appear before the Hon'ble Court either in person or through a duly instructed Advocate on **03-01-2025** at **10:30 A.M.**, failing which the matter will be heard and determined in your absence exparte, as per law.

(By Order of the Hon'ble Court)
V.S.S.R.B. SRINIVAS, Advocate
Anakapalli District,
Cell: 9440332949.

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (SENIOR DIVISION) AT GAJUWAKA
E.P. 26/2023 in O.S.26/2018

Between:
Kannamreddy Nookaratnam ..D.Hr
And
Marisetty Veerabhadra Rao ..J.Dr

NOTICE

To,**JDr/Defendant:**
Marisetty Veerabhadra Rao,
S/o Venkata Swamy, age about 60 years, Employee No.109304, Co & CCP, Senior Chargeman, Visakhapatnam Steel Plant, R/at D.No.1-5-14, Akkireddypalem, Visakhapatnam-12

Take notice that the D.Hr/plaintiff has filed the above execution petition against you seeking an order to your garnishee i.e. The General Manager, Finance & Accounts, Visakhapatnam Steel Plant,Visakhapatnam, to attach your retirement benefits. As you are intentionally avoiding service of notice, the Hon'ble Court was pleased to order issuance of notice to you by way of paper publication.You are hereby summoned to appear before the above mentioned Court on **27-12-2024** at **10:30 A.M**. in person or through an Advocate duly instructed to answer all the material questions relating to the above matter or else the matter will be heard and determined in your absence.

T. PARTHA SARADHI,
M. NAGESWARA RAO,
Advocates, Visakhapatnam-17.

IN THE HONOURABLE COURT OF THE I ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A. 62/2022 IN O.S. 50/2022 AND O.S. 50/2022

Between:
Neeli Bharathi and another ... Petitioners/Plaintiffs
And
Boddeda Tata Rao and others ... Respondents / Defendants

To
The Respondents nos.6 and 8
6) Ramesh, S/o. not known to the petitioners/plaintiffs, aged about 38 years, Door No.39-33-160/5, First Floor, Madhavadhara, VUDA Colony, Visakhapatnam - 530018.
8) Teja, S/o. not known to the petitioners/plaintiffs, aged about 40 years, Door No.39-33-160/5, First Floor, Madhavadhara, VUDA Colony, Visakhapatnam - 530018.

Whereas the above petitioners/plaintiffs have filed the above I.A. against you and others for the reliefs mentioned therein. Whereas it is found to the satisfaction of Honourable Court that you have been evading consistently the receipt of summons in the above proceedings. Hence, the Honourable Court was pleased to direct substitute service of summons to you by way of publication in this newspaper.

Take notice that in the above proceedings you are hereby directed to appear before the **Honourable I Addl. Senior Civil Judge Court, Visakhapatnam on 07-01-2025 at 10.30 A.M** either in person or through an Advocate failing which the hearing will take place in your absence.

(By order of the Hon'ble Court)
Tatavarthy Law Chambers (TLC)
T.V.S.K. KANAKA RAJU
M.A.S. PRABHA,
Advocates, Visakhapatnam

నిర్దేశిత గడువులోగా రెవెన్యూ సమస్యల పరిష్కారం

• ఆనందపురం రెవెన్యూ సదస్సులో జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్



ఆనందపురంలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజాశక్తి-ఆనందపురం : భూసమస్యల పరిష్కారానికి రెవిన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ అన్నారు. మంగళవారం మండలంలోని శొంఠ్యాం గ్రామంలో రెవెన్యూ సదస్సులో కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ సదస్సులలో రెవెన్యూ భూసంబంధిత సమస్యలతోపాటు . రేషన్ కార్డులలో మార్పులుచేర్పులు, జనన, మరణ ధ్రువపత్రాలు ఇతర సమస్యలను 15రోజుల్లోనూ, భూవివాదాల్లోనూ, పట్టా హక్కుల్లో తేడాలు తదితర సమస్యలపై 45 రోజుల్లో పరిష్కరిస్తామన్నారు. ఆర్‌డిఒ సంగీత్ మాధుర్, తహశీల్దార్ శ్యామ్ ప్రసాద్, నాయకులు లంక రాంబాబు ఎర్ర రాము, విఆర్‌ఒలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

గోపాలపట్నం : జివిఎంసి 92 వ వార్డు కంపరపాలెం, గోపాలపట్నంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు ప్రజల నుండి విశేష స్పందన లభించింది. స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ పి.గణబాబు పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటి పరిష్కారానికి సూచనలు చేశారు. కార్యక్రమంలో 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్, తహసీల్దార్ సిహెచ్‌వి .రమేష్, జెడిసి హేమ వతి, దేవాదాయశాఖ ఇఒ శేఖర్ బాబుపాల్గొన్నారు.

ఎస్.రాయవరం : దార్లపూడిలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో తహశీల్దారు జె.రమేష్ బాబు పాల్గొని అర్జీలు స్వీకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుభాషిణి, మండల సర్వేయర్ మూర్తి,వీఆర్వో జోగారావు, దేవాదాయశాఖ ఎంఈవో అప్పలరెడ్డి పాల్గొన్నారు.

మాడుగుల : మాడుగుల సచివాలయం 1లో సర్పంచ్ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులో తహసీల్దార్ కే.రమాదేవి పాల్గొని అర్జీలు స్వీకరించారు.కార్యక్రమంలో ఎంపీపీ రాజారామ్, రీ సర్వే డీటీ గణపతి, మండల సర్వేయర్ జగదీష్, పుప్పాల రమేష్, లెక్కల కాశీబాబు, సూర్యనారాయణవర్మ,, వీఆర్వోలు జే.వెంకటస్వామి, లీల, సత్యనారాయణ పాల్గొన్నారు.

గొలుగొండ:గొలుగొండ మండలం రావణాపల్లిలో తహశీల్దార్ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రెవెన్యు సదస్సు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మండల సర్వేయర్ సత్యానారాయణ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొల్లు సత్తిబాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు కర్రి నాయుడు నల్లబెల్లి రాజబాబు పాల్గొన్నారు.

కె.కోటపాడు : మండలంలోని కే సంతపాలెం శివారు కవికొండల అగ్రహారం, సూరెడ్డిపాలెం గ్రామాల్లో మంగళవారం రెవెన్యు సదస్సులు జరిగాయి. కవికొండల అగ్రహారంలో తహసిల్దారు పి భాగ్యవతి, సూరెడ్డిపాలెంలో మండల సర్వేయర్ శ్రీరామమూర్తి పాల్గొని రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వీఆర్వోలు గౌరీ శంకర్, జగదీష్, సునంద, సర్వేయర్ విజయలక్ష్మి, సూరెడ్డిపాలెం సర్పంచ్ రొంగలి రాము పాల్గొన్నారు.

సబ్బవరం : మండలంలోని టెక్కలిపాలెం రెవిన్యూ గ్రామంలో మంగళవారం జరిగిన రెవిన్యూ సదస్సులో భూ సమస్యలపై ఒక అర్జీ అందినట్లు తహశీల్దారు చిన్నికృష్ణ తెలిపారు. సర్పంచ్ గొంప సత్యవమ్మ, నాయనప్ప, పంచాడ శ్రీనివాసరావు, పైల వెంకట రమణ, ఆర్ఐ వీరయ్య, రీ సర్వే డిటి గణపతి రావు, వీఆర్వోలు ఎస్.కామరాజు, ఎస్.రవి, బి.ఈశ్వరరావు, ఎం.గోవింద్ పాల్గొన్నారు.

నక్కపల్లి:మండలంలోని పెదతీనార్ల , చిన తీనార్ల, దొండవాక రెవెన్యూ పరిధిలో భూములకు రిజిస్ట్రేషన్ వాల్యూ పెంచాలని సర్పంచ్ శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యులు నాగేశ్వరరావు, అప్పలస్వామి, గ్రామస్తులు తాతారావు, కొర్లయ్య తదితరులు తహసీల్దార్ నరసింహమూర్తికి వినతిపత్రం అందజేసారు. పెదతీనార్ల సచివాలయం వద్ద మంగళవారం రెవెన్యూ సదస్సు నిర్వహించారు. సుమారుగా రెండు వేల ఎకరాల రెవెన్యూ భూమి ఉందని, ఎకరానికి 5 లక్షల 50 వేలు మాత్రమే, రిజిస్ట్రేషన్ వాల్యూ ఉందని, దానిని 10 లక్షలకు పెంచాలని కోరుతూ వినతిపత్రం అందజేసారు.



పరవాడలో తహశీల్దార్‌కు అర్జీ ఇస్తున్న సర్పంచ్

పరవాడ : మండలంలోని రావాడ పంచాయతీలో జరిగిన రెవెన్యూ సదస్సులో తహశీల్దారు అంబేద్కర్ ప్రజల నుండి భూ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. అర్జీలను 45రోజుల్లో పరిష్కారం చేస్తారని తెలిపారు. రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు మాట్లాడుతూ రావాడ రెవిన్యూ సర్వే నెంబర్ 404లో 183 ఎకరాల ప్రభుత్వ భూమి అటవీశాఖ అధీనంలో ఉండడంతో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి అవ్వడం లేదని తెలిపారు. కార్యక్రమంలో డిటి నాయుడు, మండల సర్వేయర్ శ్రీనివాసరావు, వైసిపి నాయకులు కోన రామారావు, జోగినాయుడు, పంచాయతీ కార్యదర్శి అనురాధ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : మండలంలోని కరక గ్రామంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. రీ సర్వేల్లో తప్పుగా నమోదైతే రైతులు అధికారులను సంప్రదించాలని తహశీల్దార్ ఎం లక్ష్మీ సూచించారు ఆరు ఫిర్యాదులు రైతుల నుండి వచ్చినట్లు పేర్కొన్నారు.

దేవరాపల్లి : మండలంలోని చింతలపూడి గిరిజన పంచాయతీలో సమ్మెద రెవెన్యూ, చింతలపూడి రెవెన్యూలో తహశీల్దారు పి.లక్ష్మీదేవి ఆధ్వర్యంలో మంగళవారం రెవెన్యూ సదస్సులు జరిగాయి. కొండ పోడు భూములకు, బి.ఫారం భూములకు పట్టాల ఇవ్వాలని అర్జీలు పెట్టుకున్నారు.టిడిపి నాయకులు శెట్టి మంగరాజు, తామరల బుచ్చిబాబు, లక్ష్మణరావు, మొసలి తమ్మయ్య, పైడ్రాజు, కొమ్ము శంకర్, కొరత లక్ష్మణ, పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

• భీమిలి మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలో ఇప్పటికే ప్రారంభమైన పలు అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని ఎంపిపి, దంతులూరి వెంకట శివ సూర్య నారాయణ రాజు (వాసు రాజు) సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్‌లో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో కుల ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యాన్ని నివారించాలని జెడ్‌పిటిసి గాడు వెంకటప్పుడు, రెవెన్యూ అధికారులను కోరారు.వైస్ ఎంపిపిలు బోని బంగారు నాయుడు, ఎస్ దుర్గాలమ్మ, ఎంపిడిఒ ఎస్ హను మంతరావు, ఇఒపిఆర్‌డి కనకల రమేష్ నాయుడు,వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. శాఖల వారీ ప్రగతి నివేదికలను సంబంధిత శాఖల అధికారులు సభలో వివరించారు



మండల సభలో మాట్లాడుతున్న ఎంపిపి వాసురాజు

అధికారుల గైర్హాజరుపై ఆగ్రహం

• మొక్కుబడిగా ఆనందపురం మండల సమావేశం



మండల సభలో మాట్లాడుతున్న ఎంపిపి శారద ప్రియాంక

ప్రజాశక్తి -ఆనందపురం : వివిధ శాఖల అధికారులు గైర్హాజరుతో ఎంపిపి శారద ప్రియాంక అధ్యక్షతన ఆనందపురం మండల పరిషత్ సర్వసభ సమావేశం మొక్కుబడిగా సాగింది. .రెవెన్యూ, విద్య, నీటిపారుదల, ,మార్కెట్ ,గనులు, ఎపిఎస్‌ఆర్‌టిసి తదితర ముఖ్య శాఖల అధికారులు హాజరు కాకపోవడం ప్రజా ప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు రాకుంటే సమావేశాలు నిర్వహించి ప్రయోజన మేంటని జెడ్‌పిటిసి కోరాడ వెంకటరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై తీర్మానం చేసి, తగు చర్యలకు జిల్లాకలెక్టర్,ఇతర ఉన్నతాధికారులకు నివేదించాలని ఎంపిడిఒ జానకికి సూచించారు. వీధిదీపాలు, రహదారులు, భూసమస్యలపై మండల సభలో ప్రస్తావన రాగా, ఆయా శాఖల అధికారులు లేకపోవడంతో సమయం వృథా తప్ప, మండల సభవల్ల ప్రయోజనం లేదని సభ్యులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో మజ్జి వెంకట్రావు, సర్పంచులు బిఆర్‌బి నాయుడు, కోన పైడిరాజు, లోడగల రాజేశ్వరి, సిర్ల అప్పలనాయుడు, ఎర్ర పైడిరాజు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు..

నేరాలు ఘోరాలు

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని లోడగలవానిపాలెం పంచాయతీ శ్రమజీవుల కాలనీలో మంగళవారం ఒక వ్యక్తి ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాలివి. శ్రమజీవుల కాలనీకిచెందిన కంచిబోయిన రాంబాబు (31) గొర్రెలు కాపరి. మంగళవారం మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపుకు గడియ పెట్టి రేకుల షెడ్డు పైపుకు చీరతో ఉరిపోసుకుని రాంబాబు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆ సమయంలో బహిర్భూమికి వెళ్లిన మృతుని భార్య కొండమ్మ తలుపు కొట్టేసరికి తీయకపోవడంతో వెనుకనున్న కిటికీలలో చూడగా ఉరిపోసుకొని ఉన్నట్లు గుర్తించింది. స్థానికులు వచ్చి తలుపులు పగలగొట్టి లోపలికి వెళ్లేసరికి అప్పటికే రాంబాబు మృతి చెందాడు. కడుపు నొప్పితో బాధపడుతున్న రాంబాబు, మద్యానికి బానిసయ్యాడని, ఆ బాధలోనే ఆత్మహత్యకు పాల్పడ్డాడని భార్య ఫిర్యాదు మేరకు సిఐ చింతా వాసునాయుడు ఆధ్వర్యంలో పోలీసులు కేసు నమోదుచేసి, మృతదేహాన్ని పోస్టుమార్టానికి పంపారు. మృతునికి కుమార్తె దేవి, కుమారుడు తరుణ్ ఉన్నారు.

డివైడర్‌ను ఢీకొని బైకిస్ట్ దుర్మరణం

- మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి- గాజువాక : వడ్లపూడి రైల్వే వంతెనపై డివైడర్‌ను ఢీకొని పల్సర్ వాహనంపై ప్రయాణిస్తున్న, ఒక వ్యక్తి దుర్మరణం చెందగా, మరో వ్యక్తికి తీవ్ర గాయాలు పాలయ్యారు. దీనికి సంబంధించి దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలివి. నర్సీపట్నం సమీపం జోగినాయుడుపాలేనికి చెందిన పోతురాజుల వరహాలు బాబు (30) బి శ్రీను ఇద్దరు ద్విచక్ర వాహనంపై వైజాగ్ వచ్చి, తిరిగి నర్సీపట్నం వెళుతన్న సమయంలో వడ్లపూడి దగ్గర డివైడర్ ఢీకొని జోగినాయుడు దుర్మరణం చెందారు. బి.శ్రీను తీవ్ర గాయాలు పాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-వడ్డాది : మతిస్థిమితం లేని వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుచ్చయ్యపేట మండలం వడ్డాదిలోని యాదవ వీధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన పినబోయిన భవానీ(34) అనే మహిళకు కొద్ది కాలంగా మతిస్థిమితం కొరవడింది. దీంతో గత శనివారం ఇంటి నుండి బయటకు వెళ్ళిపోయింది. కుటుంబ సభ్యులు ఆమె కోసం బంధుమిత్రుల ఇళ్ల వద్ద గాలింపు చేపడుతున్నారు. ఇంతలోనే సోమవారం ఉదయం వడ్డాదిలోని స్థానిక పాండవుల చెరువు సమీపంలో ఉన్న నుయ్యిలో భవానీ శవమై కనిపించింది. మతిస్థిమితం లేకపోవడంతో నుయ్యిలో దూకి ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చని కుటుంబ సభ్యులు భావిస్తున్నారు. మృతురాలి సోదరుడు మిస్క కృష్ణ ఫిర్యాదు మేరకు బుచ్చయ్యపేట ఎస్సై ఏ శ్రీనివాసరావు కేసు నమోదు చేశారు. మృతదేహానికి శవపంచాయమ్మ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. మృతురాలికి భర్త, ముగ్గురు సంతానం ఉన్నారు.

వ్యవసాయ లైన్‌లోని విద్యుత్ వైర్లు చోరీ

ప్రజాశక్తి-ఆనందపురం : మండలంలో ఆనందపురం గ్రామపంచాయతీ శ్మశాన వాటిక రోడ్డులో కామరెడ్డి నర్సింగరావు, ఆదినారాయణ, చందక సన్యాసప్పుడు వ్యవసాయ బోర్లకు వెళ్లే విద్యుత్ లైనులోని 500 మీటర్ల వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగలించుకుపోయారు. దీంతో విద్యుత్ సౌకర్యం లేక సాగునీరు అందక వారం రోజులుగా పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన చెందుతున్నారు. దీనిపై మండల సమావేశానికివచ్చి ఎంపిడిఒ, విద్యుత్‌శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు. దీనిపై జెడ్‌పిటిసి కోరాడ వెంకటరావు స్పందించి, తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ ఎఇ సురేష్‌కుమార్‌ను కోరారు.

వివాహిత అదృశ్యం

ప్రజాశక్తి -మధురవాడ : పిఎం.పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో వివాహిత అదృశ్యంపై అందిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ బాలకృష్ణ తెలిపారు. వివరాలివి. జివిఎంసి 7వ వార్డు వాంబేకాలనీ ఎస్ఎఫ్5లో వి.రమణ తన భార్య, కుటుంబ సభ్యులతో నివాసముంటున్నాడు. ఈ నెల 10న ఇంటి నుంచి బయటకు వెళ్లిన తన భార్య ఎర్రమ్మ తిరిగి రాలేదని, ఎంతవెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడని సిఐ తెలిపారు.

అంగన్‌వాడీ భవనానికి ప్రతిపాదనలు

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి-పద్మనాభం: మండలంలోని బిఆర్ కాలవలస గ్రామపంచాయతీ బొత్సపేటలో అసంపూర్తి అంగన్వాడీ భవనం పూరిచేసేందుకు రూ.ఆరు లక్షలతో అంచనా ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులు మంజూరుకు ప్రతిపాదించినట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఉమా జానకి వెల్లడించారు. మంగళవారం ప్రజాశక్తిలో 'అసంపూర్తిగా అంగన్‌వాడీ భవనం' శీర్షికతో వెలువడిన కథనానికి స్పందించారు. దీనిపై ఎంపిపి కె.రాంబాబు, బిఆర్.తాళ్లవలస సర్పంచ్ చందక శ్రీనుతో మాట్లాడానన్నారు. ప్రతిపాదనల మేరకు నిధులు విడుదలైన వెంటనే పనులు చేపడతామన్నారు. కాగా దశాబ్దకాలంగా సొంతభవనంలేక పరాయిపంచన అంగన్వాడీ పిల్లలు, సిబ్బంది ఇబ్బందులు పడుతుండగా, అసంపూర్తి భవనం అసాంఘికచర్యలకు నెలవుగా మారడంపై స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజాశక్తి- పెందుర్తి : 'మార్నింగ్ వాక్ విత్ పబ్లిక్' ప్రోగ్రాంలో భాగంగా జివిఎంసి 95వ వార్డు వరలక్ష్మి నగర్, సంతోష్‌నగర్, స్వీపర్స్ కాలనీలలో మంగళవారం ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పర్యటించారు. కాలనీ లో ప్రధానంగా సమస్యలుగా మహిళా మండలి బిల్డింగ్, రోడ్లు, యుసిడి పనులు, వీధిదీపాలు వంటి సమస్యతోపాటు కుక్కలు,పాముల నుంచి రక్షించాలని పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ, కాలనీ చుట్టుపక్కల జంగిల్ క్లియరెన్స్ చేయించాలని అధికారులను ఆదేశించారు. సమస్యలపై ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు దాట్ల మధు కంచిపాటి మధు, జోనల్ కమిషనర్ హైమావతి రమణమ్మ, రాపర్తి కిషోర్, అయితే శ్రీనివాసరావు ముమ్మన సతీష్, మెండా సతీష్ ,94వ వార్డు అధ్యక్షులు గంటల దివాకర్, తనకాల శ్రీనివాస్, జగన్మోహన్ పాత్రుడు లక్కీ గోవింద తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ తరగతులు ప్రారంభం

ప్రజాశక్తి - ఆరిలోవ : ఐదు ముస్లిం కమిటీల ఆర్థిక సాయంతో ముస్తాఫా కాలనీ సామాజిక భవనంలో ముస్లిం పిల్లలకు ఉర్దూ, అరబ్బీ తరగతులను మంగళవారం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు ప్రారంభించారు దీనికి ఇద్దరు ఉపాధ్యాయులను నియమించారు. ఈ సందర్భంగా పిల్లలకు ఉర్దూ, అరబ్బీ పుస్తకాలు ఉచితంగా ఎమ్మెల్యే వెలగపూడి ంఅందజేసారు. ముస్లిం కమిటీ సభ్యులకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఒమ్మి సన్యాసిరావు, మూది అప్పారావు, గాడి సత్యం, ఏడువాక సన్యాసిరావు, ముగడ రాజారావు, కాలేషా పాల్గొన్నారు.

పేదల జీవనోపాధికి అండ

ప్రజాశక్తి -గాజువాక : పేదల జీవనోపాధికి అండగా ఉందామని65 వ వార్డు కార్పొరేటర్ బొడ్డు నరసింహపాత్రుడు, తహశీల్దార్ తోట శ్రీవల్లి అన్నారు. మంగళవారం దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 65వ వార్డు గిరిజా కోలనీలో వీధుల్లో వ్యర్థాలను ఏరుకుని జీవనం సాగిస్తున్న వారికి ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేస్ట్ పికర్స్ సంక్షేమానికి కంచరపాలెం, పెందుర్తి, గాజువాక మండలాల్లో గుర్తించిన గ్రామాల్లో మురికివాడల్లో .డిబిఆర్‌ఎస్ సంస్థ చైతన్య కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయ మన్నారు. ఈసందర్భంగా 30 మంది మహిళలకు అల్యూమినియం సామాన్లు, చీపుర్లు అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీనివాస్, మృణాళిని, డిబిఆర్‌ఎస్ ఫీల్డ్ కో ఆర్డినేటర్ నిఖిల, కమ్యూనిటీ మొబలైజర్ ధనలక్ష్మి, అజయ్, గురునాథ్, రమేష్ పాల్గొన్నారు

విద్యార్థులకు దంత వైద్య పరీక్షలు

ప్రజాశక్తి -భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంగివలస, అనిల్ నీరుకొండ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ ఆధ్వర్యంలో మంగళ వారం ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. పలువురు విద్యార్థులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి, దంత సంరక్షణకు పలు సూచనలు చేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ సిహెచ్ విష్ణుమూర్తి, ఐక్యుఎసి కోఆర్డినేటర్ ప్రసాదరావు, ఎన్‌ఎస్‌ఎస్ పిఒలు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్ భారాలపై సిపిఎం నిరసన



ములగాడలో విద్యుత్ బిల్లులు దహనం చేస్తున్న నాయకులు

ప్రజాశక్తి -మధురవాడ : విద్యుత్ ఛార్జీల పెంపు, స్మార్ట్‌మీటర్ల బిగింపును నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో జివిఎంసి మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. విద్యుత్ బిల్లులను దహనం చేశారు.ఈ సందర్భంగా సిపిఎం నాయకులు డి అప్పలరాజు మాట్లాడుతూ ఇప్పటికే ధరలు, ఛార్జీల మోతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలపై రూ.16,800 కోట్లు భారాలు పెంచి వసూలు చేయడం దుర్మార్గమన్నారు. ప్రజలకు నష్టం చేకూర్చే చర్యలకు ప్రభుత్వం మానుకోకుంటే, ప్రజా వ్యతిరేకత ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు.కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి రాజ్ కుమార్ ఎస్ పైడితల్లి, డి.కొండమ్మ, బి.భారతి, పోతిన అప్పలరాజు, కె.సుజాత, దారా రవి, ఎ.గురుమూర్తిరెడ్డి పాల్గొన్నారు.

ములగాడ : ట్రూఅప్‌పేరుతో విద్యుత్ ఛార్జీల పెంపును వ్యతిరేకిస్తూ సిపిఎం మల్కాపురంజోన్ కమిటీ ఆధ్వర్యంలో 59వవార్డు నెహ్రూనగర్ జంక్షన్, 63వవార్డు చింతలోవలో విద్యుత్ బిల్లులను దహనం చేశారు. నిరసనలో సిపిఎం జోన్ నాయకులు కె.పెంటారావు, కె.రమణ, పి.రామారావు, సత్తిబాబు, నీలయ్య, శంకరరావు, కె.అప్పారావు, చీమల పైడిరాజు, ఎం.శ్రీను, ఈశ్వరరావు, సూబానీ, దుర్గారావు పాల్గొన్నారు.

గాజువాక. : పెంచిన విద్యుత్ చార్జీలు రద్దు చేయాలని కోరుతూ, జివిఎంసి 70వ వార్డు దశమి కొండలో స్థానిక సిపిఎం నాయకులు. పి.నర్సింగరావు, గొలగాని అప్పారావు, లోవరాజు, దాలినాయుడు, మంగ, వెంకటలక్ష్మి, కుసుమ తదితరులు విద్యుత్ బిల్లులను దహనం చేశారు.

ఐద్వా, సిఐటియు ఆధ్వర్యాన...

పెంచిన విద్యుత్ ఛార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని కోరుతూ, గాజువాక వంద అడుగులు రోడ్డు దగ్గర మంగళవారం విద్యుత్ బిల్లులు దహనం చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి వై.సత్యవతి, సిఐటియు నాయకులు ఎం.రాంబాబు, ఎల్ బంగారంనాయుడు, ఐద్వా నాయకులు కె.సంతోషం, శ్రీలక్ష్మి, డి.రమణమ్మ, ఎం శ్రీదేవి, జి లక్ష్మి, అనసూయ, కామేశ్వరి, స్వర్ణలత పాల్గొన్నారు.



గాజువాకలో ఐద్వా, సిఐటియు ఆధ్వర్యాన బిల్లుల దహనం

కొనసాగుతున్న ఎన్ఎండి కార్మికుల ఆందోళన



నిరసన వ్యక్తం చేస్తున్న ఎన్ఎండి కార్మికులు

ప్రజాశక్తి -గోపాలపట్నం : తమ సమస్యలపై ఇప్పటివరకు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న ఎన్ఎడి ఉద్యోగులు, తమ ఆందోళనను ఉధృతం చేయాలని నిర్ణయించారు. మంగళవారం ఎన్ఎడి గేటు వద్ద కొనసాగిన నిరసనల్లో పాల్గొన్న ఎన్ఎడి సిఇ యూనియన్ ప్రధాన కార్యదర్శి రుత్తల శ్రీనివాస్ ఉద్యమ కార్యాచరణను వెల్లడించారు. మంగళవారం సంతకాల సేకరణ చేపట్టిన ఎన్ఎడి ఉద్యోగులు ఈనెల 20 వరకు కొనసాగిస్తామన్నారు. ఈనెల 21న ఎన్ఎడి గేటు వద్ద దీక్షా శిబిరం వద్ద జన జాగరణ, 22న వంటావార్పులో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సంతకాల సేకరణకు టిఎన్‌టియుసి నేతలు సంఘీభావం తెలిపారు. సందర్భంగా రుత్తల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎన్ఎడి చరిత్రలో గతనెలలో చోటుచేసుకున్న ఘటనలు దురదృష్టకరమన్నారు. గతనెల 8 నుంచి 15 వరకు జరిగిన ఘటనలపై నిష్పక్షపాత దర్యాప్తు, నార్కోఎనాలసిస్ టెస్ట్ జరిపించాలని, అపుడే వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. ఆరుగురు ఎన్ఎడి ఉద్యోగులపై పెట్టిన కేసులు ఎత్తివేత, 36మంది సస్పెన్షన్ రద్దు, విశాఖ రక్షణ రంగం, ఇతర సంస్థలలో దీర్ఘకాలంగా అమలు జరుగుతున్నట్టు స్టోరేజ్ ఒటి పద్ధతిని కొనసాగింపు ద్వారా 2024 సివిలియన్ సంవత్సరానికి సార్థకత చేకూర్చాలని కోరారు. ఎన్ఎడిలో జిఎంగా ఉన్నపుడు అమలుచేసిన విధానాలను సిజిఎంగా మారేసరికి విధాన నిర్ణయాలను మార్చేయడంతోపాటు, దీనిపై తన కార్యాలయానికి చర్చలకు పిలిచి, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వైనంపై చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎడి సిఇ, ఐఎన్‌టియుసి నాయకులు కార్మికులు పాల్గొన్నారు.

పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రచారం



ప్రచారంలో పిడిఎఫ్ టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థిని విజయగౌరి

ప్రజాశక్తి -గోపాలపట్నం : ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీచేస్తున్న కోరెడ్ల విజయగౌరి మంగళవారం గోపాలపట్నంలో ప్రచారం చేపట్టారు. గోపాలపట్నం పరిధిలో పలు విద్యాసంస్థల్లోని ఉపాధ్యాయ ఓటర్లను కలిసి, పరిచయం చేసుకుని, రానున్న ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఉపాధ్యాయులు, విద్యా సమస్యలపై శాసనమండలిలో గళం విప్పుతానని, తనకు ఒక అవకాశం ఇవ్వాలని కోరారు.

సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ

ప్రజాశక్తి-పద్మనాభం : ఐక్యరాజ్యసమితి మార్గనిర్ధేశనం ప్రకారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 17అంశాలపై తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా ప్రాధాన్యతాక్రమంలో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై దృష్టిపెట్టాలని ఎంపిపి కె.రాంబాబు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్‌లో గ్రామసర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి రెండురోజుల శిక్షణను ప్రారంభించి మాట్లాడారు.

శిక్షణలో నేర్చుకున్న అంశాలకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో అమలు చర్యలు చేపట్టాలని కోరారు. పేదరిక నిర్మూలనతోపాటు తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ సిఇఒ కె.రాజ్‌కుమార్, ఎంపిడిఒ ఎం.విజయకుమార్, ఇఒపిఆర్‌డి మీనాకుమారి, సూపరెంటిండెంట్ జయ పాల్గొన్నారు.

బంటుపల్లి కల్లాలు రోడ్డు నిర్మాణం

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలో బంటుపల్లి గ్రామపంచాయతీ పరిధిలో పెండింగ్‌లో ఉన్న 800 మీటర్ల బిటి రోడ్డుకు మోక్షం లభించింది గ్రామపంచాయతీ, మండల పరిషత్‌ల నుంచి చెరో రూ.2లక్షలు, జిల్లా పరిషత్ నిధులు రూ.4లక్షలతో కలుపుకుని రూ.8 లక్షలతో రోడ్డు పనులు చేపట్టినట్లు సర్పంచ్ కోన పైడిరాజు తెలిపారు. ఎట్టకేలకు రోడ్డు పనులు చేపట్టడంపై స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ మోహన్, కాంట్రాక్టర్ శ్రీను పాల్గొన్నారు.

వేతనాలను వెంటనే చెల్లించాలి

జివిఎంసి అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు కార్మికుల నిరసన



మధురవాడలో నినాదాలు చేస్తున్న మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి-మధురవాడ : క్రిస్టమస్, సంక్రాంతి పండుగలుకు జివిఎంసి ప్రజారోగ్యవిభాగం కార్మికులకు పస్తులు ఉంచకుండా తక్షణమే డిసెంబర్ నెల వేతనాలను చెల్లించాలని మున్సిపల్ అవుట్ సోర్సింగ్,కాంట్రాక్టు కార్మికులు డిమాండ్ చేశారు. జివిఎంసి 6,7 వార్డుల పరిధిలో పిఎం.పాలెం, మిథిలాపురి వుడా కాలనీ, ద్రోణంరాజు కల్యాణమండపం తదితర ప్రాంతాల్లో మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికుల యూనియన్ మధురవాడ జోన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ రామప్పడు, సిహెచ్ శేషుబాబు మాట్లాడుతూ ప్రతినెలా ఒకటో తేదీన చెల్లించాల్సిన వేతనాలను, డిసెంబర్ నెలకు సంబంధించి ఇప్పటివరకు ఇవ్వకపోవడం వెనుక, పండుగకు కార్మికులను పస్తులుంచాలని ప్రభుత్వం చూస్తోందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి అప్పారావు, బి రాంబాబు, కె. నాగరాజు, డి.సూరిబాబు, కె.అర్జునమ్మ, చిన్నమ్మలు పాల్గొన్నారు.

ములగాడ : 17తేదీ వచ్చినా డిసెంబర్ నెల జీతాలు ఇప్పటివరకు చెల్లించకుంటే ఎలా బతికేదని జివిఎంసి పారిశుధ్య కార్మికులు ప్రశ్నించారు. మంగళవారం 58, 59, 60, 61, 62, ,63 వార్డు ప్యాకేజీ కార్మికులు వార్డు కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు మల్కాపురం జోన్ అధ్యక్షులు కె.రమణ, డి.రాము,రాంబాబు, సూరిబాబు, తిరుపతిరావు, రైలుబాబు, డి.రాజు, శ్రీను, ఆదినారాయణ, కుమార్, ఉమా, విజయ, మీనా, లక్ష్మి, రవణమ్మ, అప్పలకొండ, దేవి దుర్గ, పాప శ్యామల పాల్గొన్నారు.

మాధవధార : కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు, నేడు రేపు అంటూ 17 రోజులుగా డిసెంబరు నెల వేతనాలు చెల్లించకుండా జాప్యం చేస్తున్నారని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, సిఐటియు నాయకులు ఎస్ శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కమిటీ పిలుపు మేరకు వార్డు మస్తర్ పాయింట్ వద్ద మున్సిపల్ కార్మికులు నిరసన చేపట్టి నినాదాలు చేశారు. వేతనాల తోపాటు, 2016 నుండి 2020 వరకు జీతం నుంచి కోతవేసిన ఇన్‌కంటాక్స్ సొమ్ము నేరుగా ఖాతాలోని జమ చేయాలన్నారు. భద్రతపరికరాలు, పని ముట్లు ఇవ్వాలని కోరారు. సమ్మె ఒప్పందాలు అమలు చేయాన్నారు. కమిటీ నాయకులు బంగారయ్య, ధన, రమణ, అప్పలరాజు, పాపారావు, భద్ర ,దేవి, మహేశ్వరి , శివ, పాల్గొన్నారు



అనకాపల్లి జోనల్ కార్యాలయం వద్ద కార్మికుల నిరసన

అనకాపల్లి : జీవీఎంసీ మున్సిపల్ వర్కర్లకు బకాయి పడ్డ వేతనాలు తక్షణమే చెల్లించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో అనకాపల్లి జివిఎంసి కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గంటా శ్రీరామ్, కార్యదర్శి ఎర్రంశెట్టి శివ, నిమ్మకాయల అజయ్, ఎర్రంశెట్టి ఏసురాజు, నాగరాజు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



పంట దిగుబడిని పరిశీలిస్తున్న అధికారులు

కనీస పెన్షన్ సాధనకు పోరాటం

పలుచోట్ల పెన్షనర్స్‌డే



మాట్లాడుతున్న సీనియర్ పెన్షనర్ వర్మ

ప్రజాశక్తి- ములగాడ
శ్రీహరిపురం విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం భవనంలో ఎపిఆర్‌పిఎ ఆధ్వర్యంలో పెన్షనర్స్‌డేను నిర్వహించారు. సీనియర్ పెన్షనర్ యువిఎస్ఎన్ వర్మ పెన్షన్ పూర్వపరాలను వివరించారు. ఇపిఎఫ్ పెన్షనర్లను గడచిన 15ఏళ్లుగా కేంద్ర ప్రభుత్వం పెడుతున్న ఇబ్బందులను వివరించారు. కనీస పింఛను రూ.9వేలు సాధనకు ఉద్యమాన్ని కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. పెన్షనర్ల సంఘం పారిశ్రామిక ప్రాంత అధ్యక్ష కార్యదర్శులు సిహెచ్ తమ్మారావు కె.నూకరాజు, ఆడారి వెంకట్రావు, విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘ అధ్యక్షులు మూర్తి, మాజీ కార్యదర్శి తాతాజీ, క్యాషియర్ రమణ, వర్మలను సత్కరించారు.

తగరపువలస : కనీస పెన్షన్ రూ.9వేలు చేయాలనికోరుతూ పెన్షనర్ డే సందర్భంగా చిట్టివలస జ్యూట్ మిల్లు పెన్షనర్ల సంఘం అధ్వర్యంలో మంగళవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. చిట్టి వలస లేబర్ వెల్ఫేర్ సెంటర్ నుంచి జ్యూట్ కార్మిక వాడ మీదుగా స్థానిక జంక్షన్ వరకు ర్యాలీ సాగింది. అక్కడ నిరసన చేపట్టారు. సిఐటియు నాయకులు ఆర్ఎస్ఎన్ మూర్తి, ఎస్ అప్పలనాయుడు, రవ్వ నరసింగరావు పాల్గొని సంఘీభావం తెలిపారు.

జ్యూట్ పింఛనుదారుల సంఘం అధ్యక్షులు కానూరు రాంబాబు, ప్రధాన కార్యదర్శి దామోదర బాబాజీ, ఉపాధ్యక్షులు చిల్ల అప్పారావు, కోశాధికారి పంపాన సూర్య నారాయణ, సహాయ కార్యదర్శి ఎం అప్పల రాజు, నాయకులు సింగిడి అప్పారావు పాల్గొన్నారు



జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో పెన్షనర్లు

విశాఖ కలెక్టరేట్ : పెన్షన్ అంటే దానం కాదని, ఉద్యోగ విరమణ తర్వాత గౌరవప్రదమైన జీవనానికి హక్కు అని ఎపి రిటైర్డ్ పెన్షనర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బిటి.మూర్తి అన్నారు. ఎపిఆర్‌పిఎ విశాఖ నగర కమిటీ ఆధ్వర్యాన జివిఎంసి గాంధీ వద్ద మంగళవారం పెన్షనర్స్ డే వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస పెన్షన్ రూ.9 వేలు ఇవ్వాలన్నారు. కెఎం.కుమార్ మాంగళం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ షిప్ యార్డు, హిందూస్తాన్ జింక్, హెచ్‌పిసిఎల్, ఆర్‌టిసి, బిహెచ్ఇఎల్, ఇతర ప్రభుత్వ రంగ సంస్థల నుంచి పెన్షనర్లు పాల్గొన్నారు. పలువురిని సత్కరించారు.



తగరపువలసలో నిరసన తెలుపుతున్న దృశ్యం

సబ్బవరం : జాతీయ పెన్షనర్స్ దినోత్సవం వేడుకలు స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ సబ్బవరం మండల యూనిట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పీవీఎస్ పట్నాయక్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. పెన్షనర్స్ డే సందర్భంగా సీనియర్స్ సిటిజన్స్ మల్ల శ్రీరాములు నాయుడు, ధనమిరెడ్డి అప్పలస్వామి, ఏ.మహాలక్ష్మి, రొంగలి శ్రీరాములును ఘనంగా సన్మానించారు. అనంతరం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి డి నరసింహమూర్తి, కన్వీనర్ పి.సత్యనారాయణ, ట్రెజరర్ కొల్లి దేవుడు, సుమారు 70 మంది పెన్షనర్లు పాల్గొన్నారు.

వడ్డాది : విశ్రాంత ఉద్యోగులకు కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలని పెన్షనర్లు కోరారు. మంగళవారం వడ్డాదిలో జాతీయ పెన్షనర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. పెన్షన్ అమలుకు కృషి చేసిన సుప్రీంకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ వైవి చంద్ర చూడ్, న్యాయవాది డిఎస్ నకారాల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల పెన్షనర్స్ అసోసియేషన్ కన్వీనర్ సయ్యపు రెడ్డి భాస్కరరావు, సభ్యులు పి.సాంబశివరావు, సాయం కొండదొర, తామాడ సత్యనారాయణ, ఎస్.లక్ష్మీనారాయణ తలారి మాణిక్యం, సాలాపు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

కశింకోట : మండలంలోని బయ్యవరం ప్రభాకర్ చౌదరి తోటలో జాతీయ పెన్షన్స్ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈసందర్భంగా పలువురిని సన్మానం చేశారు. కార్యక్రమంలో కసింకోట విశ్రాంతి ఉద్యోగుల అధ్యక్షులు పాము సూర్యనారాయణ, నంబా రమణ, కే కామేశ్వరరావు, మహేశ్వరి, రామచంద్రరావు పాల్గొన్నారు.



కశింకోటలో పెన్షనర్లను సత్కరిస్తున్న దృశ్యం

పంట కోత ప్రయోగం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని చింతలపూడి పంచాయతీ చిన సోంపురం గ్రామంలో మంగళవారం ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద వరి పంట కోత ప్రయోగం నిర్వహించారు. అనకాపల్లి జిల్లా డిప్యూటీ స్టాటికల్ ఆఫీసర్ జి. వైకుంఠరావు ఆధ్వర్యంలో ఈ పంట కోత ప్రయోగం జరిగింది. ఈ సందర్భంగా 5 మీటర్ల పరిధి మధ్యలో గల వరి దుబ్బులను కోసి ఆ దుబ్బులో ఉన్న గింజలను దులపుగా వచ్చిన గింజలను బరువు ఎంత వచ్చిందో చూశారు. ఐదు మీటర్ల పంట కోత ప్రయోగంలో 15.210 కేజీల దిగుబడి రాగా ఇలా ఎకరానికి ఎంత దిగుబడి వస్తాది అనేది పంట కోత ప్రయోగాలను బట్టి అంచనా వేయడం జరుగుతుందని ఆయన రైతులకు వివరించారు.

టెన్త్ మోడల్ పేపర్ల పుస్తకాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-సబ్బవరం : పదో తరగతి విద్యార్థుల కోసం యూటీఎఫ్ రూపొందించిన ఎస్ఎస్‌సి మోడల్ పేపర్ల పుస్తకాలను మండల విద్యాశాఖాధికారి ఎస్.లక్ష్మణరావు మంగళవారం ఆవిష్కరించారు. మండల విద్యాశాఖ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల గౌరవాధ్యక్షులు పి.తమ్మారావు మాట్లాడుతూ యూటిఎఫ్ అకడమిక్ సెల్ ఆధ్వర్యంలో నిపుణులైన అధ్యాపకులచే రూపొందిన ఈ మోడల్ పేపర్లు గత సంవత్సరం అత్యధిక మార్కుల సాధనకు ఎంతగానో విద్యార్థులకు ఉప యోగపడ్డాయని తెలిపారు. ఈ పుస్తకం ధర రూ.75 ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూటిఎఫ్ అధ్యక్షులు బి.నాగరాజు, ఉపాధ్యాయులు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌సి వర్గీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలి

ప్రజాశక్తి- సబ్బవరం : ఎస్‌సి వర్గీకరణ ప్రక్రియ వేగవంతం చేయాలని ఎంఆర్‌పిఎస్ ఉత్తరాంధ్ర జిల్లాల రీజినల్ కో-ఆర్డినేటర్ ఇండుగుబిల్లి దేముడుబాబు మాదిగ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఏర్పాటు చేసిన ఏక సభ్య కమిషన్ చైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా విజయనగరం జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా మాదిగ మరియు 59 ఉపకులాల తరుపున రాష్ట్ర యూనిట్‌గా ఎబిసిడి వర్గీకరణ చేయాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దేముడు బాబు మాట్లాడుతూ ఎస్‌సిలను 1999లో ఏ బి సి డిలుగా విభజించారని, దాని వలన 59 ఎస్‌సి ఉపకులాలకు సమ న్యాయం జరిగిందని, సుప్రీం కోర్టు తీర్పు అనుగుణంగా రాష్ట్రం లో మళ్ళీ అదే తరహాలో ఎస్‌సిలను వర్గీకరణ చేయాలని కోరారు. వర్గీకరణ అయ్యేవరకు రాష్ట్రంలో ఉద్యోగాల భర్తీ చేయరాదన్నారు.

సాగునీటి కాలువలపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి-అచ్యుతాపురం : సాగునీటి కాలువలపై దృష్టి సాధించాలని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ అన్నారు. అచ్చుతాపురంలో ఎమ్మెల్యే స్వగృహం వద్ద మంగళవారం నూతనంగా ఎన్నికైన నీటి సంఘం ఉపాధ్యక్షులు కాయల వసంతరావు, ఉప్పవరం గ్రామ ఉపసర్పంచ్ కూనిశెట్టి సత్తిబాబు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్ని దొరబాబు, మాజీ ఉపసర్పంచ్, కడప మహాలక్ష్మి నాయుడు గంగిరెడ్డి భాస్కరరావు తదితరులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సాగునీటి కాలువల మరమ్మతులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. రైతన్నలకు అనుకూలంగా పనిచేయాలని సూచించారు. సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరారు.



ఎమ్మెల్యేను కలిసిన కాయల వసంతరావు తదితరులు

బకాయిలు చెల్లించాలి

ప్రజాశక్తి-చోడవరం : చోడవరం సుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం ఆదుకోవాలని, రైతులు కార్మికుల బకాయిలు చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ డిమాండ్ చేశారు. లేకుంటే రైతులు, రైతు సంఘాలతో కలిసి ఆందోళన చేపడతామని హెచ్చరించారు. చోడవరంలో మంగళవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ గత ఏడాది క్రషింగ్ సీజన్ కు సంబంధించి రైతులు కార్మికులకు సుమారు 12 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని, ఫ్యాక్టరీ ప్రారంభమవుతున్న పాత బకాయిలు చెల్లించకుండా రైతులు చెరుకు ఎలా సరఫరా చేయగలరని ప్రశ్నించారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఐదేళ్లపాటు ప్రభుత్వ గ్యారెంటీతో సుమారు 90 కోట్ల రూపాయలు తెచ్చామని, దీంతో ఎక్కడ అప్పులు చేయకుండా ఫ్యాక్టరీ నిర్వహణ జరిగిందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఫ్యాక్టరీకి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. గడిచిన మహాజన సభలో స్థానిక ఎమ్మెల్యే, ఫ్యాక్టరీ చైర్మన్ జిల్లా కలెక్టర్ రైతులకు బకాయిలు చెల్లిస్తామని వాగ్దానం చేశారని, కానీ నేటికీ బకాయిలు చెల్లించ లేదన్నారు. సక్రమంగా పేమెంట్లు చెల్లించకపోవడంతో రైతులు చెరుకు పంటకు దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఏడువాక సత్యారావు, వెంపలి ఆనంద్ ఈశ్వరరావు, బొడ్డేడ సూర్యనారాయణ, పల్ల నర్సింగరావు, దొడ్డి వెంకట్రావు, నాగులపల్లి రాంబాబు, పుల్లటి వెంకట్రావు, ఓరుగంటి నెహ్రు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ధర్మశ్రీ

నేటి విద్యుత్ పొదుపు భావితరాలకు వెలుగు

ప్రజాశక్తి-అనకాపల్లి : నేడు మనం చేసే విద్యుత్ పొదుపు భావి తరాలకు వెలుగునిస్తుందని ఏపీఈపీడీసీఎల్ ఏడిఈ నక్క సురేష్ అన్నారు. తుమ్మపాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకొని వనరులను సద్వినియోగం చేసుకోవడం, ఉన్న విద్యుత్తును పొదుపుగా వినియోగించుకోవడం అవసరమని చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో ఏఈ ఎం దుర్గాప్రసాద్, లైన్మెన్ కే ప్రవీణ్, పాఠశాల అధ్యాపక బృందం, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

డైట్‌లో..

అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జరిగిన విద్యుత్ పొదుపుపై అవగాహన సదస్సుకు ఏపీ ఈపీడీసీఎల్ విశ్రాంత సూపరింటెండెంట్ ఇంజనీర్ కెవి. రమణారావు, డిఈఈ డివి రామారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పోస్టర్ను ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ విద్యుత్ ఇంధనాన్ని పొదుపుగా వినియోగించడం ద్వారా సహజ వనరులపై ఒత్తిడిని తగ్గించవచ్చుని పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వైకుంఠ రావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ గణేష్ ప్రసాద్, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీకృష్ణనాగ్, వివిధ విభాగాధిపతులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇంధన పొదుపుపై అవగాహన

నర్సీపట్నం టౌన్ : మాకవరపాలెం అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఇంధన పొదుపు వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాకవరపాలెం ఏఈ బాలకృష్ణ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరు విద్యుత్ ఆదా చేయాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ మాట్లాడుతూ, విద్యుత్, ఇంధన శక్తిని ఆదా చేయడంతో మన బావితరాలకు సౌకర్యవంతమైన జీవితాన్ని అందించ గలుగుతామని తెలిపారు. అతిథులను కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రావు నర్సీపట్నం ఏపీ ఈపీడీసీఎల్ ఈఈ రామకృష్ణారావును సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఏఓ డేనియల్ రాజు పాల్గొన్నారు.



డైట్‌లో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న రత్నాకర్ తదితరులు



అవగాహన కల్పిస్తున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ తదితరులు

ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన

ప్రజాశక్తి-పరవాడ : జనవరి ఒకటి నుండి గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధించబడిన నేపథ్యంలో జివిఎంసి 79వ వార్డులో మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వీధి వీధికి తిరుగుతూ ప్రజలను, షాపు యజమానులను చైతన్య పరిచే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వల్ల ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయని, ప్లాస్టిక్ వాడకం పూర్తిగా మానివేయాలని సూచించారు. ప్లాస్టిక్ వాడటం వలన క్యాన్సర్ వ్యాధులు వస్తున్నాయని తెలిపారు. చికెన్ సెంటర్లకు వెళ్ళేటప్పుడు బాక్సులు పట్టుకొని వెళ్లి చికెన్ తెచ్చుకోవాలని, మార్కెట్‌కి వెళ్ళినప్పుడు నారసంచెలు వాడాలని సూచించారు. ముఖ్యంగా మహిళలు ఎక్కువగా ప్లాస్టిక్ వలన క్యాన్సర్ వ్యాధులకు గురవుతున్నారని చెప్పారు. అందరూ ప్లాస్టిక్‌ను నిషేధించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ కోటేశ్వరరావు, సిబ్బంది, సానిటరీ సెక్రటరీలు, ముఖ్య నాయకులు మహిళలు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యక్రమాలపై కఠిన చర్యలు

ప్రజాశక్తి- మునగపాక : అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై ప్రసాదరావు హెచ్చరించారు. కొన్ని సంవత్సరాలుగా విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉండటంతో మూతపడిన స్థానిక బాలుర వసతి గృహం మందుబాబులకు అడ్డాగా మారింది. విషయం తెలుసుకున్న ప్రసాదరావు హాస్టల్ గదులను పరిశీలించారు. తాగి వదిలిన మద్యం బాటిళ్లను తొలగించి తరగతి గదులను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా మద్యం, గంజాయి వంటి మత్తు పానీయాలు సేవిస్తే, వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. గాఢాంధకారంగా ఉన్న హాస్టల్ ఆవరణలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశామని చెప్పారు. సీసీ కెమెరాలు కూడా త్వరలో ఏర్పాటు చేస్తామని ఆయన తెలియజేశారు.

మండల పరిషత్తు నిధులతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-చోడవరం : మండల పరిషత్తు నిధులతో మండల ప్రాదేశిక సభ్యులు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీపీ గాడి కాసు సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం బడ్జెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల నిధులు ఎంపిటీసీలు అందరికీ సమానంగా పంపిణీ చేయడం జరుగుతుందని, వారి నిధులతో మంచినీరు, డ్రైనేజీ వ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. చేతి బోర్లు నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆంజనేయులు, ఈవోపీఆర్డీ మహేష్, వైస్ ఎంపీపీ పైన కుమారీశ్వరరావు, పిటిసిలు గాడి అప్పారావు, పి నాయుడు, నాగేశ్వరరావు, కొట్టపు రూపాదేవి తదితరులు పాల్గొన్నారు.

షిరిడీ సాయిబాబాను దర్శించుకున్న మురళి

ప్రజాశక్తి- అనకాపల్లి : పట్టణంలోని వేల్పులవీధి షిర్డీ సాయినాథ ఆలయం ఛైర్మన్ బేతాళం శేష సాయి ఆహ్వానం మేరకు షిర్డీసాయిబాబా, దత్తాత్రేయలను మంగళవారం సుంకరమెట్ట సత్యనారాయణ స్వామి ఆలయ ఛైర్మన్ బొడ్డేడ మురళి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు కొణతాల ఫణి భూషణ్ శ్రీధర్ మాస్టారు, ప్రముఖ సంగీత విద్వాంసులు తోలేటి బుజ్జిబాబు, ఆర్కే ఎస్ శర్మ, వాసు, విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.



మురళిని సత్కరిస్తున్న దృశ్యం

అల్పపీడన వర్షాలపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-ఆనందపురం

అల్పపీడన ప్రభావంతో అక్కడక్కడా చిరుజల్లులు కురుస్తున్న నేపథ్యంలో వరిరైతులుఅప్రమత్తంగా ఉండాలని ఎఓ సంధ్యారత్నప్రభ సూచించారు. మంగళవారం రైతులను కలిసి సూచనలు చేశారు. తుఫాను తీవ్రత తగ్గేంతవరకు వరికోతలను రైతులంతా వాయిదా వేసుకోవాలని, కోసిన వరిచేనును పొలాల్లో అలాగే వదిలేయకుండా కుప్పలు పెట్టాలన్నారు. నూర్పిడి పూర్తయి సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు పంపించాలన్నారు. రాశులుగా పోసిన ధాన్యంపై టార్పాలిన్లు కప్పాలన్నారు. మండలంలోని బోని రైతుసేవా కేంద్రం, ఆనందపురం పిఎసిఎస్‌లో టార్పాలిన్లు సిద్ధంగా ఉన్నాయని, కోరిన రైతులకు ఉచితంగానే ఇస్తారన్నారు. రైతులు అవసరానికి టార్పాలిన్లు వినియోగించుకుని, తర్వాత తిరిగి ఇచ్చేయాలని సూచించారు

రావికమతం : భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన కారణంగా రైతులందరూ అప్రమత్తంగా ఉండాలని రావికమతం మండల వ్యవసాయ అధికారిని రూప తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తుఫాన్ హెచ్చరికలు ఉన్న కారణంగా కోసిన వరి పంట పొలంలో ఉన్నట్లయితే వెంటనే కుప్పలు పెట్టుకోవాలని, నూర్చిన ధాన్యం బస్తాల్లో వేసుకొని సురక్షిత ప్రాంతాలకు చేర్చుకోవాలన్నారు. వరి కోత కోయని రైతులు వాయిదా వేసుకోవాలని ఆమె సూచించారు.

మాడుగుల : మరో రెండు రోజుల్లో ఉత్తరాంధ్రకు వర్ష సూచన పొంచి ఉందని కోతలు కోస్తున్న రైతాంగం అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి ఎం.వాసుదేవరావు అన్నారు. మంగళవారం సాగరం, ఎం.కోడూరు గ్రామాలలో పొలం పిలుస్తోంది నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మాడుగుల మండలంలో 8 క్లస్టర్లలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులు దళారుల చేతిలో పడి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధర క్వింటాకు రూ. 2300 పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది ఎల్ లక్ష్మి, వి.కమల రైతులు పాల్గొన్నారు.

చీడికాడ : రైతులు చెమటోడ్చి పండించిన ధాన్యాన్ని దళారీ వ్యవస్థకు అమ్మి మోసపోవద్దని మండల వ్యవసాయ అధికారిని కృష్ణవేణి తెలిపారు. మండలంలోని కండివరం, ఎల్బీపట్నం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. చీడికాడ, దిబ్బపాలెం రెండు క్లస్టర్‌గా కొనుగోలు సేకరణ చేస్తున్నట్లు ఆమె తెలిపారు.

కె.కోటపాడు : మండలంలోని గొండుపాలెం, రొంగలినాయుడు పాలెం గ్రామాల్లో మంగళవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమాలు నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఎంవి.సోమశేఖర్ కల్లాలను, పొలాలను సందర్శించారు. రైతులను కలిసి మాట్లాడారు. మరోసారి తుఫాన్ హెచ్చరికల నేపథ్యంలో వరిచేలు కోతలను వాయిదా వేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



రైతులకు అవగాహన కల్పిస్తున్న కె.కోటపాడు వ్యవసాయాధికారి

దేవరాపల్లి : మండలంలోని బి.కింతాడలో గ్రామంలో మండల వ్యవసాయ అధికారి ఎల్ వై కాంతమ్మ ఆధ్వర్యంలో మంగళవారం పోలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతులందరూ వ్యవసాయ అధికారుల సూచనలు తప్పక పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కడిమి నాగేశ్వరరావు, విడదల సత్యారావు, తుంపాల నాయుడు, వ్యవసాయ విస్తరణాధికారి ఎస్ కిరణ్ కుమార్, ఏఎస్ఓ రజిని, కుమారి, డి.వరుణ్ (విహెచ్ఎ), సిహెచ్ వాసు పాల్గొన్నారు.

అభిజిత్ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాము



నిరసన తెలుపుతున్న అభిజిత్ కార్మికులు

ప్రజాశక్తి-అచ్యుతాపురం

అభిజిత్ కార్మికులకు చట్ట ప్రకారం రావలసిన బకాయి వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ రాము డిమాండ్ చేశారు. అజిత్ కార్మికులతో మంగళవారం ఆయన సమావేశమై మాట్లాడారు. అజిత్ యాజమాన్యం అక్టోబర్ 13న చట్ట విరుద్ధంగా లే ఆఫ్ ప్రకటించిందని గుర్తు చేశారు. మూడు నెలలు కావస్తున్నప్పటికీ నేటి వరకు కార్మికులకు ఎటువంటి బకాయి వేతనాలను చెల్లించలేదని పేర్కొన్నారు. నవంబర్ 15న బోనస్సు చెల్లిస్తామని నవంబర్ 30 నాటికి వేతనాలు చెల్లిస్తామని అధికారికమైన ఒప్పందంలో యాజమాన్యం అంగీకరించిందని గుర్తు చేశారు. బకాయి పడిన వేతనాలు చెల్లించక, పని కల్పించగా అభిజిత్ కార్మికులు ఆర్థికంగా సాంఘికంగా సమస్యలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తే మరోసారి ఉద్యమం తప్పదని హెచ్చరించారు.

రైతులపై హర్యానా ప్రభుత్వ దమనకాండను ఖండించండి

ప్రజాశక్తి-అనకాపల్లి

మూడు రైతు వ్యతిరేక నల్లచట్టాల రద్దు, పంటలకు మద్దతు ధర కల్పన, 2022 విద్యుత్ సవరణ చట్టం రద్దు తదితర సమస్యలపై కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాతపూర్వకంలో ఇచ్చిన హామీల అమలులో నిర్లక్ష్యంపై చలో ఢిల్లీ పాదయాత్ర చేపట్టిన రైతులపై పంజాబ్, హరియాణా సరిహద్దుల్లో హరియాణాలోని బిజెపి దమనకాండ దుర్మార్గమని, దీన్ని ప్రతిఒక్కరూ ఖండించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం అప్పలరాజు పిలుపునిచ్చారు. మంగళవారం .అనకాపల్లి కార్మిక,కర్షక భవనంలో విలేకరుల సమావేశంలో ప్రజా సంఘాల నేతలు మాట్లాడుతూ, మూడేళ్ల క్రితం ఇచ్చిన హామీలను నేటికీ అమలు చేయకపోవడంతో కేంద్రాన్ని ప్రశ్నించేందుకు వెళు తున్న అన్నదాతలపై సోమవారం కేంద్రం ప్రభుత్వం కనుసన్నల్లో నడుస్తున్న హరియాణాలోని బిజెపి ప్రభుత్వం టియర్ గ్యాస్,నీటి ఫిరంగులతో విచక్షణ రహితంగా దాడి చేయడం దుర్మార్గమన్నారు. ఈఘటనలో 17 మంది రైతులు తీవ్రంగా గాయపడగా అనేక మంది రైతులు అస్వస్థతకు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా కమిటీ,ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. రైతులకు కేంద్ర బిజెపి ప్రభుత్వం రాత పూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కర్రి అప్పారావు, రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన బాబు,ఎస్. ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఎం.రమణ, ఐద్వా జిల్లా కార్యదర్శి డి.వరలక్ష్మి, సిఐటియు నాయకులు పి.చలపతి పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభ్యున్నతికి కృషి చేయాలని ఎంపీడీవో వి.విజయలక్ష్మి పేర్కొన్నారు. మండల పరిషత్తు సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న రెండు రోజులు శిక్షణలో భాగంగా మంగళవారం సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కల్పించారు. స్థానిక అవసరాలను గుర్తిస్తూ భావితరాలకు ఉపయోగపడేలా పనులు చేపట్టాలని కోరారు. సాధారణ నిధులు వినియోగానికి తగిన ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఈఓపిఆర్డి విజయలక్ష్మి మాట్లాడుతూ పంచాయతీరాజ్, ఐసిడిఎస్ తదితర శాఖలకు సంబంధించి అంశాలపై అవగాహన కల్పించారు. మౌలిక సదుపాయాలు, సామాజిక న్యాయం, భద్రత సుపరిపాలన కలిగిన మహిళా స్నేహపూర్వక గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాకారపు నాగేశ్వరి దేవి, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ చేపల చెరువుల నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-దేవరాపల్లి : అక్రమంగా చేపల చెరువులు నిర్వహిస్తున్న వారి తీరు మారలేదని, వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డి.వెంకన్న మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పది రోజులు క్రితం తారువ గ్రామంలో చేపలు పెంపకానికి చికెన్ వ్యర్థ పదార్థాలు తరలిస్తున్న బొలెరో వాహనాన్ని పట్టుకొని మత్స్యశాఖ అధికారులకు అప్పగించామని, అయినా వాటిపై ఎటువంటి కేసులు నమోదు చేయలేదని పేర్కొన్నారు. సోమవారం కొత్తపెంటలో మరో బొలెరో వ్యాన్‌తో తీసుకొచ్చిన వ్యర్థపదార్థాలను పట్టుకొని కొంత మందిని మత్స్యశాఖ అధికారులు పోలీసు స్టేషన్‌కు అప్పగించారని తెలిపారు. దీనిపైనా అయినా కేసులు నమోదు చేసి కోర్టుకు తరలించాలని కోరారు. గతంలో వ్యర్థపదార్థాలతో వ్యాన్లు, ఆటోలు దొరికినప్పుడు ఖచ్చితంగా కేసు పెట్టి కోర్టుకు పంపించి కోర్టు ద్వారా అనుమతి వచ్చిన తరువాతే వాహనాలు విడిచి పెట్టేవారని, కాని మత్స్యశాఖ అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడంతో జరిమానాతో సరిపెడుతున్నారని పేర్కొన్నారు. అక్రమ చేపలు పెంపకందార్లు పట్ల అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడమంటే ప్రజలు ప్రాణాలను నాశనం చేయడమే అవుతుందని తెలిపారు. ఇప్పటికైనా కఠినంగా వ్యవహరించాలని వెంకన్న డిమాండ్ చేశారు.

ఘనంగా షర్మిల జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-అనకాపల్లి : ఏపిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల జన్మదిన వేడుకలు మంగళవారం అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. న్యూ కాలనీలో పిసిసి మాజీ సభ్యులు పివిఎస్ దత్తు స్వగృహంలో కేక్ కట్ చేయించారు షర్మిలా రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో అనకాపల్లి అసెంబ్లీ కోఆర్డినేటర్ మలపురెడ్డి కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ కాళ్ళ సత్యనారాయణ, పిసిసి సభ్యులు తుట్టా రమణ, బోయిన భానుమూర్తి యాదవ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుద్ద కిషోర్, సత్యనారాయణ స్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ సేనాపతి ఈశ్వరరావు, కత్తెర శ్రీధర్, ఆది బాబు, జి. గున్న బాబు, ఎస్. గజ్జలు పాల్గొన్నారు.

హైస్కూల్‌లో తహశీల్దారు తనిఖీలు

ప్రజాశక్తి-బుచ్చయ్యపేట : మండలంలో గల సీతయ్యపేట హైస్కూల్‌లో మంగళవారం మండల తహసీల్దార్ ఎం.లక్ష్మి తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు తయారు చేసిన పులిహోర, ఇతర ఆహార పదార్థాలను రుచి చూసారు. ఆహార పదార్ధాలను నాణ్యంగా రుచిగా తయారు చేయాలని సూచించారు. వంట పాత్రలు, పరిసరాలు శుభ్రంగా ఉంచాలన్నారు. అనంతరం టాయిలెట్లు పరిశీలించి ఆయాలతో శుభ్రత, నిర్వహణపై సూచనలు సలహాలు అందించారు. ముఖ్యంగా ఆడపిల్లలు టాయిలెట్స్ శుభ్రత గురించి సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విష్ణు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం జిల్లా మహాసభను జయప్రదం చేయాలి



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కోటేశ్వరరావు, తదితరులు

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: నర్సీపట్నంలో ఈనెల 21న జరిగే సిపిఎం బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి. కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మహాసభ పోస్టర్‌ను విడుదల చేశారు. నర్సీపట్నంలో సిపిఎం జిల్లా మహాసభలు ఈ నెల 20నుండి22 వరకు జరుగుతాయన్నారు. 21న భారీ బహిరంగ సభ జరుగుతుందని, స్థానిక ఎల్ఐసి కార్యాలయం నుండి ర్యాలీగా అబీద్ సెంటర్‌లో సభ జరుగుతుందన్నారు. విద్యుత్ చార్జీలు భారాన్ని రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటు విరమించుకోవాలన్నారు. మైదాన గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రుత్తల శంకరరావు, అడిగర్ల రాజు, ఈరెల్లి చిరంజీవి, సాపిరెడ్డి నారాయణమూర్తి, గౌరి, కెవి సూర్యప్రభ, ఎస్. సత్తిబాబు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పరవాడ : నర్సీపట్నంలో ఈనెల 21 22 తేదీల్లో జరుగు సిపిఎం అనకాపల్లి జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం మండల నాయకురాలు పి.మాణిక్యం పిలుపునిచ్చారు. ఈ మేరకు పరవాడలో మంగళవారం మహాసభల గోడ ప్రతికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాసభ సందర్భంగా 21న నర్సీపట్నం అబిద్ సెంటర్ వద్ద జరుగు బహిరంగకు ప్రజలు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో పైలా అప్పారావు, వర్రి సన్యాసిరావు, తాతబాబు తదితరులు పాల్గొన్నారు

అచ్యుతాపురం : సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని అచ్యుతాపురంలో మంగళవారం సిపిఎం నాయకులు గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అచ్యుతాపురం కన్వీనర్ ఆర్ రాము సీనియర్ నాయకులు కర్రీ అప్పారావు, సిపిఎం నాయకులు కే.రామ సదాశివరావు, బుద్ధ రంగారావు, ఎస్.కన్నం నాయుడు, నాగేశ్వరరావు, మారిశెట్టి పరదేశి నాయుడు, కే సన్యాసిరావు, మోహన్‌రావు, నాయుడు, అప్పారావు, సన్నిబాబు పాల్గొన్నారు.



అచ్యుతాపురంలో...



సత్కరిస్తున్న హోం మంత్రి అనిత

సర్పంచ్, అధికారులకు సత్కారం

ప్రజాశక్తి -నక్కపల్లి:మండలంలోని న్యాయంపూడి పంచాయతీకి సమృద్ధి నీటి సరఫరా విభాగంలో జాతీయ అవార్డు రావడంతో సర్పంచ్ రెడ్డి వరహాలు బాబు, పంచాయతీ కార్యదర్శి నరసింహారాజు, ఎంపీడీవో సీతారామరాజు, డిపిఓ శిరీషారాణి, నాగలక్ష్మి, సంబంధిత అధికారులను విశాఖలో మంగళవారం హోంమంత్రి వంగలపూడి అనిత అభినందించారు. సర్పంచ్ రెడ్డి వరహాలు బాబుతో పాటు, అధికారులను సత్కరించారు. న్యాయం పూడి పంచాయతీకి జాతీస్థాయిలో మొదటి స్థానంలో దీన్ దయాల్ ఉపదయా పంచాయితీ సతత్ వికాస్ పురస్కార్ అవార్డు దక్కడం చాలా సంతోషకరమన్నారు. ఢిల్లీలో ఈనెల 11వ తేదీన రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి చేతుల మీదుగా అందించిన పురస్కారాన్ని సర్పంచ్,అధికారులు హోం మంత్రి అనితకు చూపించారు. కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహంగా మంజూరు చేసిన కోటి రూపాయల నిధులతో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరంగా తీర్చిదిద్దాలని హోం మంత్రి అనిత అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ పాల్గొన్నారు.



వినతి పత్రం ఇస్తున్న సిపిఎం నేతలు

సాగు పట్టాలు ఇవ్వాలి

ప్రజాశక్తి-చీడికాడ:మండలంలోని కోణం పంచాయతీలో రెవెన్యూ సదస్సు సందర్భంగా తహశీల్దార్‌కు సిపిఎం జిల్లా నాయకులు గంటా శ్రీరామ్, మండల కార్యదర్శి ఆర్ దేముడు నాయుడు వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ, కోణం పంచాయతీలో ఉన్న 16 గ్రామాలలో భూములను సాగు హక్కులు కల్పించి భూ సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. సర్వే చేసి భూమి ఎవరైతే సాగు చేస్తున్నారో సాగుబడి నమోదు చేసి వెంటనే వాళ్ళందరికీ పాస్ పుస్తకం ఇవ్వాలన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

వేతనాలు చెల్లించాలి

ప్రజాశక్తి-ఎస్.రాయవరం :ప్రభుత్వ పాఠశాల కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్ వర్కర్లు, ఆయాల వేతనాలను వెంటనే చెల్లించాలని సిఐటియు అనుబంధ సంస్థ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాలల, కళాశాల శానిటేషన్ వర్కర్ల యూనియన్ సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం ఉదయం మండల విద్యా శాఖాధికారి కార్యాలయం వద్ద విద్యాశాఖాధి కార్యాలయంలో ఈ మేరకు వినతిపత్రం అందించారు. అనంతరం యూనియన్ జిల్లా నాయకులు చిందాడ రాజు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో అట్టడుగు వర్గానికి చెందిన వారు పని చేస్తున్నారన్నారు. 300 మంది విద్యార్థులకు ఒక ఆయాను ప్రభుత్వం నియమించడం మూలంగా వారిపై పనిభారం ఎక్కువగా ఉంటుందన్నారు. ప్రతి యాభై మందికి ఆయాను నియమించాలని డిమాండ్ చేశారు. శానిటేషన్ వర్కర్లకు గుర్తింపు కార్డులు, శానిటేషన్ పనిముట్లు ప్రభుత్వమే సమకూర్చాలన్నారు.

వెండి ఆభరణాలు వితరణ

ప్రజాశక్తి- మాడుగుల:మండలంలోని ఎం. కోడూరు గ్రామ దేవత మోద కొండమ్మకు అదే గ్రామానికి జాజిమొగ్గలా వరాహమూర్తి లక్ష్మి దంపతులు కుమారులు శివ, హేమ, వాసు.శ్రీదేవి దంపతులు ఆర్థిక సహాయంతో అమ్మవారికి 8 తులాలు వెండి ఆభరణాలను మంగళవారం ఉదయం ఆలయ కమిటీ చైర్మన్ సర్పంచ్ గొల్లబిల్లి సంజీవరావుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ముమ్మిన రమణబాబు, పడాల అప్పలనాయుడు, కలిమి గోపాల్, రాపర్తి సత్యనారాయణ, పోతిన జగదీష్, పడాల అప్పల నరసయ్య, చిరంజీవి పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి ప్రణాళిక



అవగాహన కల్పిస్తున్న ఎంపిడిఓ

ప్రజాశక్తి-రావికమతం: మండల కేంద్రంలో సర్పంచులు, అధికారులు సమన్వయ శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఎంపీడీవో వెంకన్న బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకన్న బాబు మాట్లాడుతూ, మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు పూర్తిచేసుకుని, రెండవ బ్యాచ్ తరగతులను మంగళవారం ప్రారంభించామన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికకు దోహద పడతాయన్నారు. శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నక్కపల్లి:పంచాయతీలు సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు అనే అంశంపై మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీఓ సీతారామరాజు ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ఎంపీపీ రత్నం ప్రారంభించారు. పంచాయతీల నిధులను సద్వినియోగం చేసుకొని గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలని ట్రైనర్లు అన్నారు. గ్రామపంచాయతీలు అభివృద్ధికి ముందస్తుగా ప్రణాళిక రూపొందించు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, పలు శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న కో - ఆర్డినేటర్

విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి -చీడికాడ:మండలం కేంద్రంలో ఏపీ మోడల్ స్కూల్, కాలేజీ విద్యార్థులకు ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో హక్ దర్శక్ కంపెనీ డిబిఎస్ ఫౌండేషన్ సహకారంతో జూనియర్ కోఆర్డినేటర్ కామిరెడ్డి మహాలక్ష్మి నాయుడు ఆధ్వర్యాన కాలేజీ విద్యార్థులకు ఇంటర్నెట్, బ్యాంకు ఖాతాలపై అవగాహన కల్పించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, శ్రమ కార్డు, ఆయుష్మాన్ భారత్ కార్డు ల ప్రయోజనాలను విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ నాయుడు, లెక్చరర్ చంద్రశేఖర్ సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలకు సరుకుల పంపిణీ

ప్రజాశక్తి-గొలుగొండ:గొలుగొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం మహిళలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. మండల టీడీపీ అధ్యక్షులు అడిగర్ల అప్పలనాయుడు మాట్లాడుతూ..సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు నిత్యవసరాలు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయీ బ్రాహ్మణ కార్పోరేషన్ డైరెక్టర్ పుల్లేటికుర్తి రమేష్, సర్పంచ్ కోసిపల్లి అప్పారావు, ఎయిమ్ రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు సరమండ వీరబాబు మాజీ సర్పంచ్ కొమరవోలు చిట్టిబాబు పాల్గొన్నారు.



వాహనాల రికార్డులు తప్పనిసరి

ప్రజాశక్తి-గొలుగొండ:వాహనదారులు తమ వాహన రికార్డులు తప్పనిసరిగా కలిగి ఉండాలని నర్సీపట్నం ఎంవి అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌విఆర్.మూర్తి అన్నారు. మంగళవారం కృష్ణదేవిపేటలో పలు వాహనాలపై కేసులు నమోదు చేశారు. అనంతరం ఆటో, మ్యాజిక్ డ్రైవర్లకు అవగాహన కల్పించారు. రోడ్డు భద్రత నియమాకాలు తప్పనిసరిగా పాటించాలని లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వాహన డ్రైవర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



వాహనాలు తనిఖీ చేస్తున్న అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్




పరిశీలిస్తున్న ఎంపిడీవో అప్పారావు

మాడుగులలో ఆధార్ సేవలు

ప్రజాశక్తి -మాడుగుల:స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆధార్ నమోదు సేవలు కల్పించారు. గ్రామంలో అంగన్వాడి పరిధిలో ఉన్న పిల్లలు, విద్యార్థులు పేరు మార్పులు, కొత్త ఆధార్ కార్డులు, కొత్త పేరు నమోదు వంటివి అప్లోడ్ చేశారు. ఎంపీడీవో కుంకి అప్పారావు ఆధార్ సర్వీస్ పనితీరును పరిశీలించారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-హుకుంపేట:మండలంలోని పెట్టు కోడలు గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక గీతాలు ఆలకించారు. స్థానిక సంఘ కాపరి జాన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. దైవజనులు పేతురు దైవ సందేశం అందించారు.



కేక్ కట్ చేస్తున్న పడాల కొండలరావు

షర్మిల జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- మాడుగుల:కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల జన్మదిన వేడుకలను మాడుగుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పడాల కొండలరావు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షర్మిల పేరిట పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సెంటెన్స్ వృద్ధాశ్రమంలో కేక్ కట్ చేసి, వృద్ధులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైయస్ షర్మిల సారథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడబండి రాజు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు యేసు రాజు, కే కోటపాడు మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి గౌరి నాయుడు, మేరీ, మధు తదితరులు పాల్గొన్నారు.



రెవిన్యూ మంత్రికి తెలుపుతున్న వెంకటేష్

22ఎ భూ సమస్యపై వినతి

ప్రజాశక్తి -నక్కపల్లి:నక్కపల్లిలో గ్రామకంఠం సర్వే నెంబర్ 237/2 నందు కల భూమి 22ఏ లో నమోదు కావడంతో క్రయవిక్రయాలు జరుపుకునే అవకాశం లేకుండా పోయిందని, రిజిస్ట్రేషన్లు కాలేదని, దీంతో ఆ సర్వే నెంబర్ లో నివాసం ఉంటున్న వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విశాఖలో మంగళవారం హెూం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు వెంకటేష్ తెలిపారు. ఈ సర్వే నెంబర్ లో గల భూమిని 22 ఏ రిజిస్టర్ నుండి తొలగించి, పూర్వం లాగా యధావిధిగా క్రయవిక్రయాలు జరుపుకునేందుకు రిజిస్ట్రేషన్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతూ రెవెన్యూ మంత్రికి వినతిపత్రం అందజేసినట్లు వెంకటేష్ వెల్లడించారు.



ఊరేగిస్తున్న పురోహితులు

వైభవంగా వెంకన్న తిరువీధి సేవ

ప్రజాశక్తి -నక్కపల్లి:ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీనివాసుడు ఆంజనేయ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాస మూర్తులను ఆంజనేయ వాహనంపై వేయింపజేసి గ్రామ తిరు వీధిలో ఊరేగించారు. పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు, శేషాచార్యులు, గోపాలా చార్యులు తదితరులు పాల్గొన్నారు.

వృధాగా తాగునీరు

ప్రజాశక్తి-ఎస్.రాయవరం: మండలంలోని ఉప్పరాపల్లి గ్రామం వద్ద తాగునీరు వృధాగా పోతుందని గ్రామస్థులు తెలిపారు. మంగళవారం గ్రామానికి చెందిన రైతులు తెలిపిన వివరాల ప్రకారం గడచిన నెల రోజులుగా ఉప్పరాపల్లి నుండి వాకపాడు వెళ్ళే పైపులైను లీకేజీ అయ్యి తాగునీరు వృధాగా పోతుందన్నారు. ఉప్పరాపల్లి పైడితల్లి కాలువ బొండా వారి పాకల వద్ద పైపులైను లీకేజి కావడంతో రాజుల వాకపాడు, వాకపాడు గ్రామాలకు తాగునీటి సరఫరా అంతంత మాత్రంగా సరఫరా అవుతుందన్నారు. ఈ విషయమై స్థానిక పంచాయితీ కార్యదర్శికి నవాచారంవిచ్చినా పట్టించుకోలేదని గ్రామ స్థులు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పైప్‌లైన్ మరమ్మతు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.



వృధాగా పోతున్న తాగునీరు

శారద ఆశయాలను సాధిద్దాం



అనకాపల్లిలో నివాళి అర్పిస్తున్న లోకనాథం, నాయకులు

ప్రజాశక్తి-అనకాపల్లి

కార్మికోద్యమనేత కామ్రేడ్ డి.శారద ఆశయాలను సాధించడానికి కృషి చేయాలని సిపిఎం అనకాపల్లి జిల్లా కార్యదర్శి కె.లోకనాథం పిలుపునిచ్చారు. కామ్రేడ్ శారద 20వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి లోకనాథంతో పాటు పార్టీ సీనియర్ నాయకులు జి.నాయనబాబు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లు రాజు అధ్యక్షతన జరిగిన సభలో లోకనాథం మాట్లాడుతూ ఆదర్శ కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టి తుది శ్వాస వరకూ ఆదర్శవంతమైన కమ్యూనిస్టుగా బతికిన ధన్యజీవి కామ్రేడ్ డి.శారద అని కొనియాడారు. ఎస్‌ఎఫ్ఐ, సిఐటియు, మహిళా సంఘం అభివృద్ధి కావటానికి శారద అహర్నిశలూ శ్రమించారని గుర్తు చేశారు. శారద అరుదైన వ్యక్తిత్వం, చెరగని చిరునవ్వు, అప్యాయమైన పలకరింపు ఆమెకు నిత్యాభరణాలన్నారు. కార్యకర్తలను ఉత్సాహపర్చడం, పార్టీని కుటుంబంగా భావించడంతో పాటు నిరంతరం పార్టీ అభివృద్ధి కోసం పరితపించేవారని తెలిపారు. ఆమె ఆశయ సాధనకు కృషి చేయడమే ఆమెకు ఘనమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కర్రి అప్పారావు, కె.తేలయ్యబాబు, బి.ఉమామహేశ్వరావు, కె.ఈశ్వరావు, కె.సోమునాయుడు, ఎం.రమణ, పి. చలపతి తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యాన

డి.శారద 20వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి ఐద్వా నాయకులు పూలమాలలతో నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి డిడి.వరలక్ష్మి, నాయకులు యు.వాణి, పార్వతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

కశింకోట : డి.శారద 20వ వర్ధంతి సందర్భంగా కశింకోటలో ఐద్వా, సీఐటీయూ నాయకులు ఆమె చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు దాకారపు శ్రీనివాసరావు, ఐద్వా కార్యదర్శి డిడి.వరలక్ష్మి, నాయకులు తనూజా, శ్యామల, చిన్నారి, పెద్ద అమ్మాజీ, రమాదేవి, నూకరత్నం, పార్వతి, పాల్గొన్నారు.

నర్సీపట్నం టౌన్:ప్రజల కోసం, శ్రామిక మహిళల కోసం జీవితాంతం కృషి చేసిన కామ్రేడ్ డి.శారద అని స్థానిక కొత్త వీధిలో మంగళవారం ఏర్పాటు చేసిన సంతాప సభలో పలువురు వక్తలు కొనియాడారు. ముందుగా శారద చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నాయకులు కె.వి సూర్యప్రభ, లగుడు గౌరి మాట్లాడుతూ, డి.శారద విశాఖ డైరీలో ఒక శ్రామిక మహిళగా, ఆ సంఘానికి నాయకత్వం వహిస్తూ, విశాఖ ఉమ్మడి జిల్లాలో శ్రామిక మహిళా ఉద్యమంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు. అంగన్వాడీ సంఘ నిర్మాణంలో శారద కీలకంగా వ్యవహరించారన్నారన్నారు. శ్రామిక మహిళా సంఘానికి జాతీయ స్థాయి కౌన్సిల్ సభ్యురాలుగా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. కష్టజీవుల కోసం అహర్నిశలు పాటుపడిన గొప్ప వ్యక్తి డి. శారద అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళలు కృష్ణవేణి, సామ్రాజ్యం పాల్గొన్నారు.



నర్సీపట్నంలో...



నివాళి అర్పిస్తున్న కుమార్, నాయకులు

విశాఖ కలెక్టరేట్ : బలమైన కార్మిక పోరాటాలు నిర్వహించడమే శారదకు నిజమైన నివాళి అని సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ అన్నారు. సిఐటియు ఆలిండియా జనరల్ కౌన్సిల్ మాజీ సభ్యులు, శ్రామిక మహిళా నాయకులు డి.శారద 20వ వర్ధంతి సభ జగదాంబ దరి సిఐటియు జిల్లా కార్యాలయంలో జరిగింది. తొలుత శారద చిత్రపటానికి సంఘం సీనియర్ నాయకులు ఎస్.జ్యోతీశ్వరరావు, వై.రాజు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ శారద విద్యార్థి దశ నుంచి పోరాటాలలో చురుకుగా పాల్గొన్నారన్నారు. ఆమె విశాఖ డెయిరీలో ఉద్యోగం చేసుకుంటూ విశాఖ జిల్లాలో సిఐటియు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారన్నారు. కార్యక్రమంలో నాయకులు పోలేశ్వరరావు, పి.మణి, ఎం.సుబ్బారావు, అప్పలరాజు, కృష్ణ, కుమారి, కె.చంద్రశేఖర్, ఎం.సూరీడు, ప్రదీప్, జివి.రమణ, భారతి పాల్గొన్నారు.

కంచరపాలెంలో...

ఐద్వా కంచరపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో కంచరపాలెంలో జరిగిన కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు బి.పద్మ మాట్లాడారు. శారద సేవలను కొనియాడారు. తొలుత శారద చిత్రపటానికి మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ పూల మాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమానికి కె.అనురాధ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఆర్.భవాని, కె.హేమలత, సిహెచ్.కమల, పి.సావిత్రి పాల్గొన్నారు.

మెగా మెడికల్ క్యాంపునకు స్పందన

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం, మెడికవర్ హాస్పిటల్ సౌజన్యంతో మంగళవారం అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన మెగా మెడికల్ క్యాంపునకు విశేష స్పందన లభించింది. దాదాపు 200 మంది రోగులు హాజరై వైద్య పరీక్షలు చేయించుకున్నారు. మెడికల్ క్యాంపును ప్రముఖ పిల్లల శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ శ్రీనివాసరావు ప్రారంభించారు. క్యాంపు వివరాలను బాధ్యులు టి.కామేశ్వరరావు మీడియాకు తెలిపారు. అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం, ప్రజారోగ్య వేదిక ప్రతి నెలా ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అలాగే ప్రతిరోజూ విజ్ఞాన కేంద్రంలో డాక్టర్ శ్రీనివాసరావు ఉచిత వైద్య సేవలు అందజేస్తున్నారని వెల్లడించారు. మంగళవారం నిర్వహించిన మెడికల్ క్యాంపునకు మెడికవర్ హాస్పిటల్ నుంచి డాక్టర్ శ్రవణ్, డాక్టర్ శిరీష్, కిరణ్, సిబ్బంది, మెడికల్ రిప్రజెంటేటివ్స్ యూనియన్ నుంచి చంద్రమౌళి, సంజయ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రం నుంచి ఎంఆర్‌డి.రాజు హాజరయ్యారు.



వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

ప్రశ్నాపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: సమ్మేటివ్-1 ప్రశ్న పత్రాలు టౌన్ పోలీస్ స్టేషన్ నర్సీపట్నం నుండి మంగళవారం పాఠశాలకు పంపిణీ చేశారు. ప్రతీ రోజూ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలకు పోలీస్ స్టేషన్ నుండే ప్రశ్న పత్రాలను అందచేయడం జరుగుతుందని ఎంఈఓ తలుపులు తెలియజేశారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ ఆదేశాల మేరకు ప్రశ్నా పత్రాలను పోలీస్ స్టేషన్‌లో భద్రపరచి ప్రతిరోజు ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారని తెలియజేశారు.



ప్రశ్నా పత్రాలు ఇస్తున్న పోలీస్

ఉక్కు సమస్యపై ఢిల్లీకి పోరాట కమిటీ నేతలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో : వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌లో మూడు నెలలుగా కార్మికులకు జీతాలు ఇవ్వకపోవడం, ఉక్కు సమస్యలపై కేంద్రం స్పందించకపోవడంతో ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు జె.అయోధ్యరాం, డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, వరసాల శ్రీనివాసరావులు మంగళవారం రాత్రి ఢిల్లీకి ప్రయాణమయ్యారు. కేంద్ర ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామితో బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు వీరు భేటీ కానున్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి అపాయింట్‌మెంట్‌ను కేరళ సిపిఎం ఎంపీ వి.శివదాసన్ తీసుకున్నారని అయోధ్యరాం మంగళవారం రాత్రి విశాఖ ఎయిర్‌పోర్టు వద్ద 'ప్రజాశక్తి'కి తెలిపారు. రాష్ట్రంలో కూటమి నేతలు అధికారం చేపట్టి ఆరు నెలలవుతున్నా స్టీల్‌ప్లాంట్ సమస్యను పట్టించుకోవడం లేదన్నారు. జీతాల్లేక నాలుగు నెలలుగా ఉద్యోగులు, కార్మికులు, ఆరు నెలలుగా వేతనాలలేక కాంట్రాక్టు కార్మికులు, వారి కుటుంబ సభ్యులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేదన చెందారు. ఢిల్లీలో ఉక్కు శాఖ మంత్రి కుమారస్వామిని కలిసి స్టీల్‌ప్లాంట్ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేయనున్నట్లు తెలిపారు.



ఢిల్లీకి బయలుదేరిన పోరాట కమిటీ నాయకులు

ఎండాడ ల్యాండ్ మాఫియా అక్రమాలను అరికట్టాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : ఎండాడ రూరల్ ప్రాంతంలో ల్యాండ్ మాఫియా పలు ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తూ, అమ్మకాలు చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలకు అవరోధాలు కల్పిస్తోందని, ఎప్పటికప్పుడు వారి అక్రమాలను ప్రభుత్వాధికారుల దృష్టికి ఆధారాలతో సహా తీసుకువస్తున్న తమలాంటి వారిపై దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని, అధికారుల అండతో అక్రమ కేసులు బనాయిస్తున్నారని ఎండాడ రూరల్ ప్రాంతానికి చెందిన అల్లూరి పార్వతి మంగళవారం కలెక్టరేట్‌లో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. తమపై జరుగుతున్న దాడులను వివరించారు. అక్రమ నిర్మాణాలు, కబ్జాలు క్రమేపీ పెరుగుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ గెడ్డగా నిర్ణయించిన భూమిలో రెండు రోజుల క్రితం ఒక అక్రమ నిర్మాణానికి స్లాబ్ వేస్తుండగా తాము సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. పైపెచ్చు ఆక్రమణదారులకు అనుకూలంగా మాట్లాడుతున్నారని తెలిపారు.

టెన్త్‌లో ఉత్తీర్ణతా శాతాన్ని పెంచాలి

ప్రజాశక్తి-చింతపల్లి:పదవ తరగతి ఉత్తీర్ణతా శాతన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అల్లూరి జిల్లా డీఈవో పి.బ్రహ్మాజీరావు సూచించారు. స్థానిక మండల విద్యాశాఖ అధికారులు పనసల ప్రసాద్, బోడం నాయుడు లతో కలిసి మండలంలోని వివిధ పాఠశాలలను మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఇందులో భాగంగా బెన్నవరం ఎంపియుపి పాఠశాల, అంజలి శనివారం మినీ గురుకులం, తాజంగి కేజీబీవీ పాఠశాలను సందర్శించారు.